PRGI Reg No -"APTEL/26/A1193

నేటి శుభోదయ
ప్రతి క్షణం – ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....
ప్రతిక్షణం... ప్రజల కోసం...
www.netishubhodaya.com
96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, సంపుటి 01, సంచిక 208, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, శుక్రవారం - 18 - సెప్టెంబర్ - 2026 , వెల రూ.5/-

## తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు.. ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల




- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితా తయారీకి షెడ్యూల్ విడుదల
- మహబూబ్‌నగర్, వరంగల్ నియోజకవర్గాలకు ఎన్నికల ప్రక్రియ
- సెప్టెంబర్ 20 నుంచి నవంబర్ 6 వరకు దరఖాస్తుల స్వీకరణ
- పాత ఓటర్లు కూడా మళ్లీ కొత్తగా నమోదు చేసుకోవాలని స్పష్టం
- డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితా ప్రకటన

హైదరాబాద్: తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను మిగతా 2 లో

# కాశీలో బాలాజీ ఆలయానికి 10 ఎకరాలు కేటాయించాలి

## వారణాసిలో ప్రధాని మోదీ జన్మదిన వేడుకల్లో చంద్రబాబు

**వారణాసిలో చంద్రబాబు వాగ్ధాటి..**

'VKS' మంత్రంతో సభికులను అలరించిన ఏపీ సీఎం

- మోదీ పాలనను వివరిస్తూ 'VKS' మంత్రాన్ని ఆవిష్కరించిన సీఎం
- చంద్రబాబు ప్రసంగానికి రాజ్‌నాథ్ సింగ్ ప్రత్యేక అభినందనలు
- ఎన్డీఏ బంధం చెక్కుచెదరదని, ఏపీకి అండగా నిలిచారని స్పష్టీకరణ



అమరావతి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా వారణాసిలో నిర్వహించిన 'కాశీ-వాద్‌నగర్ సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సభలో ఆయన తన వాగ్ధాటితో మిగతా 2 లో



## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి.. రంగంలోకి రెవెన్యూ అధికారులు

- కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చర్యలు
- సమీపంలోని ప్రభుత్వ భూములపై రెవెన్యూ అధికారుల ఆరా

## పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు జగన్ పై అనిత ఫైర్



- డీఎస్సీ నియామకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని అనిత మండిపాటు
- డీఎస్సీ పూర్తయిన ఏడాది తర్వాత బురద చల్లుతున్నారని ఆగ్రహం
- వాస్తవాలు ఏమిటో ప్రజలకు తెలుసని వ్యాఖ్య



## రాజకీయాల్లో హుందాతనానికి ప్రతీక నాని.. మంత్రి లోకేశ్ భావోద్వేగ నివాళి

- గుండెపోటుతో మరణించిన ఆళ్ల నానికి మంత్రి లోకేశ్ నివాళి
- రాజకీయాల్లో నాని హుందాగా వ్యవహరించారని కొనియాడిన లోకేశ్
- వ్యక్తిగత విమర్శలకు తావివ్వకుండా సమస్యలపైనే పోరాడారన్న మంత్రి మిగతా 2 లో



## రాష్ట్రంలో తీవ్ర కరవుపై ముందస్తు చర్యలు శూన్యం కూటమి ప్రభుత్వంపై జగన్ ధ్వజం

- రాష్ట్రంలో కరవు పరిస్థితులపై జగన్ ఆందోళన
- ఈ ఖరీఫ్‌లో సాగు 56.4 లక్షల ఎకరాలకే పరిమితమయిందన్న జగన్
- రైతులను నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రమవుతున్న

# తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం

## తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందాం

- ★ సెప్టెంబర్ 17వ తేదీ మన బాధ్యతను కూడా గుర్తు చేసే రోజు
- ★ ఈ చారిత్రక నేపథ్యం, ఉద్యమాల ఫలాలు ప్రజల జీవితాల్లో కనిపించాలి
- ★ రైతుకు భరోసా ఉండాలి. మహిళలు ఆర్థికంగా ఎదగాలి. అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి



హైదరాబాద్: రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అభివృద్ధి చేరడానికి నాలుగు కోట్ల ప్రజల భాగస్వామ్యంతో తెలంగాణను ప్రపంచం గర్వించే రాష్ట్రంగా తీర్చిదిద్దుకుందామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందామని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అభివృద్ధి అన్ని ప్రాంతాలకు చేరాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మిగతా 2 లో

## కేసీఆర్, కుటుంబ ఆస్తులపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు.. తీవ్రంగా స్పందించిన కేటీఆర్



- కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందనడంపై కేటీఆర్ ఆగ్రహం
- మాజీ సీఎంకు ఉన్నది 67 ఎకరాలేనని స్పష్టం
- పుట్టుక నుంచి తమ ఆస్తులపై విచారణకు సిద్ధమని ప్రకటన
- మీ ఆస్తులపైనా విచారణకు సిద్ధమా అంటూ రేవంత్‌కు సవాల్
- సీఎం రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్



## 2004 అఫిడవిట్‌లో ఒక్క ఎకరం లేదు.. కేసీఆర్ భూములపై పొంగులేటి సంచలన ప్రశ్నలు

- 2004 అఫిడవిట్‌లో కేసీఆర్‌కు భూమి లేదన్న పొంగులేటి
- ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని ప్రశ్న
- కేసీఆర్ భూస్వామ్య కుటుంబంలో పుట్టారన్న బీఆర్ఎస్ వాదనపై కౌంటర్

## చైనా నుంచి బయటకు వెళ్లడం ఇక అంత ఈజీ కాదు.. కొత్త రూల్స్‌తో షాక్!

### చైనాలో కొత్త నిష్క్రమణ ఆంక్షలు అమల్లోకి

- పౌరులు, విదేశీయుల ప్రయాణంపై అధికారులకు విస్తృత అధికారాలు
- జాతీయ భద్రత పేరుతో ఆంక్షలు విధించే అవకాశం
- నిబంధనలపై హెచ్‌ఆర్‌డబ్ల్యూ తీవ్ర ఆందోళన
- విదేశీయులపైనా గతంలో ఆంక్షలు విధించిన ఉదాహరణలు



ఢిల్లీ: చైనా ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశ పౌరులతో పాటు విదేశీయులు చైనా నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకునే అధికారం అధికారులకు ఈ నిబంధనలు కల్పిస్తున్నాయని హ్యూమన్ రైట్స్ వాచ్ మిగతా 2 లో

## మోదీ ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్.. ప్రధాని వాడిన ఆ పదాల అర్థమేంటో తెలుసా?

### ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్ వాడుతున్న ప్రధాని మోదీ

- యువతకు చేరువయ్యేందుకు కొత్త కమ్యూనికేషన్ వ్యూహం
- 'ఫ్లెక్స్', 'ఫోమో', 'ఓజీ' వంటి పదాల వినియోగం
- ఎస్ఆర్‌సీసీ, ఇండియా-డెన్మార్క్ సదస్సుల్లో ఈ పదాల ప్రస్తావన
- యువ ఓటర్లను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యంగా విశ్లేషణ



ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగ శైలిలో మార్పులు చేస్తూ, యువతకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా, నేటి తరం మిగతా 2 లో

# రాష్ట్రంలో తీవ్ర కరవుపై ముందస్తు చర్యలు శూన్యం
## కూటమి ప్రభుత్వంపై జగన్ ధ్వజం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో తీవ్రమవుతున్న కరవు, వర్షాభావ పరిస్థితులపై వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రీజనల్ కో-ఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన జిల్లాల వారీగా పరిస్థితులపై సమీక్ష జరిపారు. ఖరీఫ్ ప్రారంభం నుంచి సెప్టెంబర్ 16 వరకు రాష్ట్రంలో 51 శాతానికి పైగా వర్షపాతం లోటు నమోదైందని, మొత్తం 688 మండలాల్లో 628 మండలాలు తీవ్ర వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. ఎల్‌నినో ప్రభావం ఉంటుందని ముందే తెలిసినా కూటమి ప్రభుత్వం నివారణ చర్యలు చేపట్టడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ఖరీఫ్‌లో సాధారణంగా 76 లక్షల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా కేవలం 56.4 లక్షల ఎకరాలకే పరిమితమైందని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. విత్తనం వేయలేకపోయిన రైతులకు ఎకరాకు రూ.15,000, పంట దెబ్బతిన్న రైతులకు ఎకరాకు రూ.25,000 చొప్పున ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు ఉచిత పంటల బీమాను పునరుద్ధరించి పాత బకాయిలైన రూ.3,000 కోట్లను విడుదల చేయాలన్నారు. ఒక్కో రైతుకు అన్నదాత సుఖీభవ కింద పెండింగ్‌లో ఉన్న రూ.41,000 చెల్లించాలని సూచించారు. ఇన్‌పుట్ సబ్సిడీ కింద రూ.6,000 కోట్లు అందించాలన్నారు. రాయలసీమ ప్రాజెక్టులకు నీటిని తరలించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. సాగునీటి రంగంలో ప్రభుత్వం అవలంబిస్తున్న తీరును తప్పుబడుతూ, పోలవరం నిల్వ సామర్థ్యంపై రాజీపడటం ఉనికి కోసం లిఫ్ట్ ప్రాజెక్టులతో డ్రామాలు ఆడుతున్నారని జగన్ విమర్శించారు. కరవు బారిన పడిన గ్రామీణ ప్రాంత ప్రజల కోసం అదనంగా 150 రోజుల ఉపాధి హామీ పనులు కల్పించాలని, తాగునీటి ఎద్దడి నివారణకు ఉచిత ట్యాంకర్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు వైసీపీ క్షేత్రస్థాయి కార్యాచరణ చేపడుతుందని, త్వరలోనే తాను స్వయంగా కరవు ప్రాంతాల్లో పర్యటించి రైతులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు.

# చైనా నుంచి బయటకు వెళ్లడం ఇక అంత ఈజీ కాదు..

ఢిల్లీ: చైనా ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త నిబంధనలపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. దేశ పౌరులతో పాటు విదేశీయులు చైనా నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకునే అధికారం అధికారులకు ఈ నిబంధనలు కల్పిస్తున్నాయని హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్ఆర్‌డబ్ల్యు) తెలిపింది. ఈ నిర్ణయం అంతర్జాతీయంగా గుర్తించిన దేశాన్ని విడిచి వెళ్లే హక్కుకు విరుద్ధంగా ఉందని పేర్కొంది. సెప్టెంబరు 15 నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి వచ్చాయి. జాతీయ భద్రత, ప్రమాదాల పేరుతో, స్పష్టత లేని కారణాలతో ప్రయాణాన్ని అడ్డుకునే అవకాశం అధికారులకు కల్పించారని హెచ్ఆర్‌డబ్ల్యు ఆరోపించింది. దేశం విడిచి వెళ్లడంపై ఆంక్షలు విధించాలంటే అవి అవసరమైనవి, సమంజసమైనవిగా ఉండాలని అంతర్జాతీయ మానవ హక్కుల చట్టాలు చెబుతున్నాయని సంస్థ పేర్కొంది. హెచ్‌ఆర్‌డబ్ల్యు ఆసియా విభాగం డిప్యూటీ డైరెక్టర్ మాయా వాంగ్ ఈ నిర్ణయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎవరిని దేశం నుంచి బయటకు వెళ్లనివ్వాలి? ఎవరిని అడ్డుకోవాలి? అన్నది అధికారులు తమ ఇష్టానుసారం నిర్ణయించే పరిస్థితి ఏర్పడుతోందని ఆమె అన్నారు. మానవ హక్కుల కార్యకర్తలు, కొన్ని మైనారిటీ వర్గాల అంతర్జాతీయ ప్రయాణాలపై ఇప్పటికే చైనా అధికారులు నిఘా, ఆంక్షలు పెంచారని తెలిపారు. విదేశీయులపైనా ఇదే పరిస్థితి ఉండొచ్చని హెచ్‌ఆర్‌డబ్ల్యు హెచ్చరించింది. 2025 జులైలో ఓ అమెరికా ప్రభుత్వ ఉద్యోగి, వెల్స్ ఫార్గో బ్యాంక్ అధికారి చైనా నుంచి బయటకు వెళ్లకుండా అడ్డుకున్నారని పేర్కొంది. వారిపై ఎలాంటి క్రిమినల్ కేసులు నమోదు కాలేదని తెలిపింది. చైనా గత దశాబ్దంలో దేశం విడిచి వెళ్లే విషయంలో ఆంక్షలు క్రమంగా పెంచిందని హెచ్‌ఆర్‌డబ్ల్యు పేర్కొంది. ముఖ్యంగా మతపరమైన మైనారిటీలు, మానవ హక్కుల కార్యకర్తలపై ప్రయాణ పరిమితులు పెరిగాయని తెలిపింది. 2016లో జిన్‌జియాంగ్ అధికారులు గతంలో జారీ చేసిన పాస్‌పోర్టులను స్వాధీనం చేసుకున్న తర్వాత మైనారిటీ ఉయ్‌గర్ ముస్లింల విదేశీ ప్రయాణంపై ఆంక్షలు మరింత తీవ్రమయ్యాయని చెప్పింది. కొత్త నిబంధనలు భావ వ్యక్తీకరణ, విద్యా స్వేచ్ఛపై కూడా ప్రభావం చూపొచ్చని హెచ్‌ఆర్‌డబ్ల్యు ఆందోళన వ్యక్తం చేసింది. దేశం విడిచి వెళ్లకుండా అడ్డుకుంటారేమో అనే భయంతో చైనా పౌరులు, విదేశీయులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో వెనుకడుగు వేసే అవకాశం ఉందని పేర్కొంది.

## కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై ప్రభుత్వ దృష్టి..
# రంగంలోకి రెవెన్యూ అధికారులు

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు చెందిన ఫామ్‌హౌస్ భూములపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరిస్తున్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో నివేదికలు సిద్ధం చేస్తున్నారు. ఫామ్‌హౌస్‌కు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూముల సర్వే నంబర్లు, గతంలో ఈ భూములను సాగు చేసిన రైతుల పేర్లు, ప్రస్తుత భూ రికార్డుల వివరాలతో అధికారులు సమగ్ర నివేదికను రూపొందిస్తున్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై విచారణ జరిపిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ ప్రకటనకు అనుగుణంగానే అధికారులు ఇప్పుడు చర్యలు ప్రారంభించారు. ఇందులో భాగంగానే ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంపై దృష్టి పెట్టారు. కేసీఆర్ భూముల విస్తీర్ణం, వాటి స్వరూపంపై కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ పరిణామం ప్రాధాన్యత సంతరించుకుంది.

## తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు..
# ఓటర్ల జాబితా షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: తెలంగాణలోని రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాల ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితా తయారీ షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్, వరంగల్-ఖమ్మం-నల్గొండ స్థానాలకు ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలని ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, సెప్టెంబర్ 20న ఓటర్ల నమోదుకు సంబంధించిన పబ్లిక్ నోటీసు జారీ చేయనున్నారు. అప్పటి నుంచి నవంబర్ 6 వరకు అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అనంతరం నవంబర్ 25న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురిస్తారు. ఈ జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణకు నవంబర్ 25 నుంచి డిసెంబర్ 10 వరకు గడువు ఉంటుంది. వీటిని పరిష్కరించిన అనంతరం, డిసెంబర్ 30న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. గతంలో పట్టభద్రుల ఓటరుగా పేరు నమోదు చేసుకున్న వారు కూడా తప్పనిసరిగా తిరిగి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పాత ఓటు రద్దవుతుందని, కొత్త జాబితాలో పేరు ఉంటేనే ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ఈ రెండు స్థానాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీలు వాణీదేవి, తీన్మార్ మల్లన్నల పదవీకాలం వచ్చే ఏడాది మార్చి నెలతో ముగియనుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా రూపకల్పన ప్రక్రియను ప్రారంభించింది.

## 2004 అఫిడవిట్‌లో ఒక్క ఎకరం లేదు..
# కేసీఆర్ భూములపై పొంగులేటి సంచలన ప్రశ్నలు

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భూముల వ్యవహారంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర ఆరోపణలు చేశారు. 2004 కరీంనగర్ లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో తనకు ఒక్క ఎకరా భూమి కూడా లేదని కేసీఆర్ పేర్కొన్నారని గుర్తుచేశారు. ఇప్పుడు వేల కోట్ల విలువైన భూములు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. కేసీఆర్ పుట్టుకతోనే వందల ఎకరాల భూస్వామ్య కుటుంబంలో జన్మించారంటూ బీఆర్ఎస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలకు ఆయన ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ స్వయంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్‌ను గతంలో ఎక్స్‌లో పంచుకున్న పొంగులేటి.. తెలంగాణ ఉద్యమ కాలంలో, ఆ తర్వాత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆయన ఆస్తులు భారీగా పెరిగాయని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల అఫిడవిట్లే స్పష్టం చేస్తున్నాయని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణ ఉద్యమకారులకు అప్పులు మిగిలితే.. కేసీఆర్ కుటుంబానికి మాత్రం లక్షల కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయని పొంగులేటి ప్రశ్నించారు. ప్రభుత్వ భూములు, పేదలు, దళితులకు చెందిన అసైన్డ్ భూములను దోచుకోవడం వల్లే ఈ ఆస్తులు వచ్చాయా అని నిలదీశారు. అయితే ఇవన్నీ ఆరోపణలేనని, వాటిపై సంబంధిత ఆధారాలు లేదా అధికారిక నిర్ధారణ వివరాలను ఈ పోస్టులో వెల్లడించలేదు. ఉద్యమకారుల త్యాగాల పునాదులపై కల్వకుంట్ల కుటుంబం ఆస్తులు కూడబెట్టుకుందని పొంగులేటి ఆరోపించారు. కేసీఆర్‌కు పుట్టుకతోనే వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ చెబుతున్నారని, మరి 2004 ఎన్నికల అఫిడవిట్‌లో ఆ వివరాలు ఎందుకు లేవని ప్రశ్నించారు. ఎన్నికల అఫిడవిట్‌లో తప్పులు రాశారా? లేక ప్రజలకు తప్పుడు సమాచారం చెబుతున్నారా? అని కేటీఆర్‌ను పొంగులేటి నిలదీశారు.

## మోదీ ప్రసంగాల్లో జెన్-జీ స్లాంగ్..
# ప్రధాని వాడిన ఆ పదాల అర్థమేంటో తెలుసా?

ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ తన ప్రసంగ శైలిలో మార్పులు చేస్తూ, యువతకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా, నేటి తరం యువత (జెన్-జీ) ఎక్కువగా వాడే ఆధునిక పరిభాషను, స్లాంగ్ పదాలను తన ప్రసంగాల్లో ఉపయోగిస్తూ అందరినీ ఆకర్షిస్తున్నారు. ఆయన ప్రసంగాల్లో ఈ కొత్త పదజాలం వాడటం వెనుక, యువ ఓటర్లను ఆకట్టుకోవాలనే స్పష్టమైన వ్యూహం కనిపిస్తోంది. ఇటీవల ఢిల్లీలోని శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ (ఎస్ఆర్‌సీసీ) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆ కళాశాల పూర్వ విద్యార్థులను 'ఓజీ' లుగా అభివర్ణించారు. జెన్-జీ పరిభాషలో 'ఓజీ' అంటే 'ఒరిజినల్ గ్యాంగ్‌స్టర్' అని అర్థం. అంటే తమ రంగంలో అత్యంత ప్రావీణ్యం ఉన్నవారిని, ప్రత్యేకమైన వారిని గౌరవంగా ఇలా పిలుస్తారు. ఇదే ప్రసంగంలో 'ఫ్లెక్స్' అనే పదాన్ని కూడా ఆయన వాడారు. "ఈ రోజుల్లో కూడా ఢిల్లీ యూనివర్సిటీలో మీరు ఎస్ఆర్‌సీసీ విద్యార్థి అని చెప్పుకోవడం ఒక 'ఫ్లెక్స్' లాంటిదే" అని ఆయన వ్యాఖ్యానించారు. తమకున్న హోదాను, నైపుణ్యాన్ని లేదా విజయాన్ని గర్వంగా ప్రదర్శించడాన్ని 'ఫ్లెక్స్' అంటారు. ఇంతకుముందు 2022లో డెన్మార్క్ ప్రధానితో కలిసి ఇండియా-డెన్మార్క్ బిజినెస్ ఫోరమ్‌లో ప్రసంగిస్తూ ప్రధాని 'ఫోమో' (ఫీఓఎమ్ఓ) అనే పదాన్ని ప్రస్తావించారు. 'ఫియర్ ఆఫ్ మిస్సింగ్ అవుట్' అనే పదబంధానికి సంక్షిప్త రూపమే ఈ 'ఫోమో'. సోషల్ మీడియాలో ఈ పదం చాలా ప్రాచుర్యం పొందింది. భారత్‌లో పెట్టుబడులు పెట్టని వారు గొప్ప అవకాశాన్ని కోల్పోతారని, వారు 'ఫోమో'కు గురవుతారని చెప్పడానికి మోదీ ఈ పదాన్ని చమత్కారంగా ఉపయోగించారు. ప్రధాని మోదీ ఈ తరహా పదాలను ఉపయోగించడం ఒక విస్తృత కమ్యూనికేషన్ వ్యూహంలో భాగమని విశ్లేషకులు భావిస్తున్నారు. సోషల్ మీడియా, ముఖ్యంగా ఇన్‌స్టాగ్రామ్ తరహా కంటెంట్‌తో యువతను ఆకట్టుకోవడం దీని ప్రధాన ఉద్దేశం. సంప్రదాయ రాజకీయ ప్రసంగాలకు భిన్నంగా, మారుతున్న కాలానికి అనుగుణంగా తనను తాను మలచుకుంటూ యువతరంతో మమేకం అయ్యేందుకు మోదీ చేస్తున్న ఈ ప్రయత్నం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది.

# తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందాం

మొదటి పేజి తరువాయి

తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఆధునిక తెలంగాణను నిర్మించుకుందామని అన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. అభివృద్ధి అన్ని ప్రాంతాలకు చేరాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యంగా చెప్పారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా 4 కోట్ల తెలంగాణ ప్రజలకు ముఖ్యమంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ, ఆత్మగౌరవం, హక్కుల కోసం పోరాడిన యోధులకు ఈ చారిత్రక సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. "అభివృద్ధి, సంక్షేమంతో పాటు ఆత్మగౌరవం, స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం మా ప్రజా పాలనకు పునాదులు. సెప్టెంబర్ 17వ తేదీ మన బాధ్యతను కూడా గుర్తు చేసే రోజు. ఈ చారిత్రక నేపథ్యం, ఉద్యమాల ఫలాలు ప్రజల జీవితాల్లో కనిపించాలి. రైతుకు భరోసా ఉండాలి. మహిళలు ఆర్థికంగా ఎదగాలి. అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలి. పేద బిడ్డకు మంచి చదువు, మంచి వైద్యం అందాలి. యువతకు ప్రపంచంతో పోటీ పడే అవకాశాలు రావాలి. తరతరాల అణిచివేత, దోపిడీ, భూస్వామ్య, పెత్తందారీ విధానాలపై ధిక్కార స్వరం వినిపించిన నేల తెలంగాణ. నిరంకుశ పాలకులకు వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన యోధులకు పుట్టినిల్లు తెలంగాణ. అస్తిత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఈ నేల ఎప్పటికప్పుడు ప్రజా చైతన్యాన్ని రగిలించింది. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాజ్యం అధికారికంగా భారతదేశంలో అంతర్భాగమైంది. రాచరిక పాలన నుంచి ప్రజాస్వామ్య పాలనకు మార్గం తెరుచుకున్న చారిత్రక సందర్భం. అందుకే సెప్టెంబర్ 17ను మనం "ప్రజా పాలన దినోత్సవం"గా జరుపుకుంటున్నాం. ప్రజా పాలన అంటే ప్రజల మాటకు విలువ ఇవ్వడం... వారి సమస్యలకు పరిష్కారం చూపడం. వారి హక్కులను కాపాడడం. ప్రభుత్వ వనరులు అందరికీ చేరేలా చూడడం. అదే స్ఫూర్తితో ప్రజల ఆత్మగౌరవానికి పట్టం కడుతూ ప్రజా పాలన కొనసాగిస్తున్నాం. తెలంగాణ ఇప్పుడు పొరుగు రాష్ట్రాలతో కాదు, ప్రపంచంతో పోటీ పడుతోంది. రాష్ట్ర తలసరి ఆదాయం రూ. 4,18,931కు చేరింది. ఇది దేశ తలసరి ఆదాయం కన్నా దాదాపు 91 శాతం అధికం. అభివృద్ధి అంకెల్లో మాత్రమే కాకుండా ప్రజల జీవితాల్లో కనిపించాలన్నదే మా లక్ష్యం. ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి. ప్రతి రైతు కుటుంబం సంతోషంగా ఉండాలనే లక్ష్యంతో రూ.2 లక్షల వరకు పంట రుణాలు మాఫీ చేశాం. రూ.20,616 కోట్లు విడుదల చేసి 25.35 లక్షల రైతు కుటుంబాలను అప్పుల ఊబి నుంచి బయటపడేశాం. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశాం.

సన్నాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ చెల్లించాం. ప్రభుత్వం ఇచ్చిన మద్దతుతో వరి సాగు విస్తీర్ణం, దిగుబడిలో తెలంగాణ దేశంలోనే నెంబర్‌వన్ స్థానంలో నిలిచింది. 32 నెలల్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1 లక్ష 72 వేల కోట్లు ఖర్చు చేశాం. భూ భారతి చట్టం ద్వారా భూ పరిపాలనలో సమగ్ర సంస్కరణలు తీసుకొచ్చాం. భూధార్, ఏఐ ఆధారిత భూమిత్ర సేవలు ప్రారంభించాం. 5 లక్షల 94 వేల మంది రైతులకు పట్టాదార్ పాస్‌బుక్‌లు జారీ చేశాం. కృష్ణా జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటా కోసం న్యాయపోరాటం చేస్తున్నాం. పాలమూరు--రంగారెడ్డి, సీతారామ ఎత్తిపోతలు, ఎస్ఎల్‌బీసీతో పాటు ఇతర పెండింగ్ ప్రాజెక్టుల పనులను యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నాం. తెలంగాణలో ప్రతి ఆడబిడ్డ సగర్వంగా జీవించాలి. ఆర్థికంగా స్వతంత్రంగా ఎదగాలి. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మా ప్రభుత్వం పనిచేస్తోంది. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం. ఈ ప్రయాణాలతో మన ఆడబిడ్డలకు రూ.12,385 కోట్ల మేర ఖర్చు ఆదా అయింది. గృహజ్యోతి కింద 53 లక్షలకు పైగా కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. 43 లక్షల కుటుంబాలకు రూ. 500కే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ద్వారా 1 లక్ష 68 వేల మంది ఆడబిడ్డలకు రూ. 4,709 కోట్ల సహాయం చేశాం. 4.54 లక్షల స్వయం సహాయక సంఘాలకు రూ.60 వేల 487 కోట్ల బ్యాంకు లింకేజీ, రూ. 1,900 కోట్ల వడ్డీ రాయితీ కల్పించాం. మహిళా మార్ట్‌లు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులతో మహిళల ఆదాయం పెంచుతున్నాం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 3.42 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. 15 లక్షలకు పైగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశాం. 43 లక్షలకు పైగా మందికి సామాజిక భద్రతా పింఛన్లు అందిస్తున్నాం. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ల కింద సుమారు రూ. 31 వేల కోట్లు అందించాం. తాజాగా మరో 2.25 లక్షల మందికి పింఛన్లు ఇచ్చేందుకు రంగం సిద్ధమైంది. ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో నివసించాలనేది మా ప్రభుత్వ ఆశయం. ఇందిరమ్మ ఇళ్ల తొలి దశలో రూ. 22,500 కోట్లతో 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు అందించాం. రెండో దశలో మరో 2.50 లక్షల ఇళ్లు మంజూరు చేశాం. హైదరాబాద్ నగర పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఇందిరమ్మ టవర్ల నిర్మాణాన్ని ప్రారంభించాం. సామాజిక అంతరాలను తగ్గించి ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే లక్ష్యంతో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వేను శాస్త్రీయంగా చేపట్టాం. ఆ సర్వే గణాంకాల ఆధారంగా విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదానికి పంపించాం. గౌరవ సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి దేశంలోనే తొలిసారిగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాం. ఫిబ్రవరి 4ను ప్రతి ఏటా "తెలంగాణ సోషల్ జస్టిస్ డే" గా జరుపుకుంటున్నాం. సామాజిక న్యాయం అంటే మాకు నినాదం కాదు. వెనుకబడిన వారిని ముందుకు తీసుకురావడం. ప్రజా ప్రభుత్వానికి విద్య, వైద్యం రెండు కళ్లలాంటివి. కుల, మత భేదాలు లేకుండా పిల్లలందరికీ నాణ్యమైన విద్య అందాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు నిర్మిస్తున్నాం.

ఒక్కో నియోజకవర్గంలో 20 నుంచి 25 ఎకరాల్లో సకల వసతులతో వీటి నిర్మాణం చేపడుతున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతులు ప్రారంభించాం. ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు అందించేందుకు రూ. 927 కోట్లు ఖర్చు చేస్తున్నాం. మధ్యాహ్న భోజనాన్ని 12వ తరగతి విద్యార్థుల వరకు విస్తరించాం. 11 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నాం. విద్యా రంగంలో తీసుకున్న చర్యలతో పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో తెలంగాణ 28వ స్థానం నుంచి 18వ స్థానానికి చేరుకుంది. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాల ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌కు తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నాం. అమెరికాకు చెందిన నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీతో పాటు బ్రిటన్‌లోని 17 స్వతంత్ర విద్యా సంస్థల సమాఖ్య యూనివర్సిటీ ఆఫ్ లండన్ తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌ల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశాయి. ఆరోగ్య రంగానికీ అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 5 లక్షల 19 వేల మందికి రూ.2,526 కోట్ల సహాయం అందించాం. సామాన్యుడికి కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో గోషామహల్‌లో రూ.2,700 కోట్లతో కొత్త ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణం మొదలైంది. సనత్‌నగర్‌లో మర్రి చెన్నారెడ్డి టిమ్స్ సూపర్? స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభించుకున్నాం. అల్వాల్, ఎల్బీనగర్ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను త్వరలో అందుబాటులోకి తీసుకొస్తాం. వరంగల్‌లో 2 వేల పడకలతో టిమ్స్ ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొస్తాం. తెలంగాణ ఉద్యమంలో యువత ముందుండి పోరాడింది. ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల కోసం పోరాడింది. 72 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను పారదర్శకంగా పూర్తి చేశాం. గ్రూప్-1 నుంచి గ్రూప్-4 వరకు పరీక్షలను పారదర్శకంగా నిర్వహించాం. ఏఐతో ఉద్యోగాల స్వరూపం మారుతోంది. కొత్త నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతోంది. అందుకే నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట వేస్తూ యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేశాం. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేసుకున్నాం. ఏటీసీలో శిక్షణ పొందిన విద్యార్థులు ఈరోజు క్యాంపస్? ప్లేస్?మెంట్స్ సాధిస్తున్నారు. పాలిటెక్నిక్ కాలేజీల్లోనూ కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నాం. మన యువత ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలి. రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులను కూడా వేగంగా విస్తరిస్తున్నాం. రూ. 38,595 కోట్లతో 122.9 కిలోమీటర్ల మెట్రో రెండో దశ విస్తరణకు ప్రతిపాదనలు పంపించాం. ఆదిలాబాద్, మామునూరు విమానాశ్రయాలకు అనుమతులు సాధించాం. అవసరమైన భూసేకరణ చేపట్టాం. హైదరాబాద్ ప్రజలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలనే లక్ష్యంతో మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రారంభించాం. 55 కిలోమీటర్ల పరిధిలో మూసీని పునరుజ్జీవింపజేస్తాం.

ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే ఆహార కల్తీని ఎట్టి పరిస్థితుల్లో సహించం. అందుకే టీజీ సేఫ్ ఏర్పాటు చేసి కఠినంగా వ్యవహరిస్తున్నాం. యువత పెడదోవ పట్టకుండా రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా తీర్చిదిద్దేందుకు ఈగల్ వ్యవస్థను పటిష్ఠం చేశాం. ఈ రోజు అవసరాలు తీర్చడమే కాదు. మా లక్ష్యం రేపటి తెలంగాణను నిర్మించడం. తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను సాధించేందుకు ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనేది మా సంకల్పం. దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచే దిశగా అడుగులు వేస్తున్నాం. దాదాపు 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని దేశంలో తొలి నెట్-జీరో స్మార్ట్ సిటీ నిర్మిస్తున్నాం. డిసెంబర్‌లో నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 సందర్భంగా ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను ఆవిష్కరిస్తాం. ఫ్యూచర్ సిటీలో టీసీఎస్ రూ.70 వేల కోట్లతో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ నిర్మించేందుకు ముందుకు వచ్చింది. రూ.లక్ష కోట్ల పెట్టుబడితో అమెజాన్ ఇప్పటికే డేటా సెంటర్ నిర్మాణం చేపట్టింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, లైఫ్ సైన్సెస్ హబ్, ఈవీ పార్క్, ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎడ్యుకేషన్ సిటీ వంటి ప్రత్యేక జోన్లతో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నాం. రీజినల్ రింగ్ రోడ్డు, గ్రీన్‌ఫీల్డ్ హైవేలు, డ్రైపోర్టులు, హైదరాబాద్--నాగపూర్, హైదరాబాద్--బెంగళూరు, హైదరాబాద్--విజయవాడ పారిశ్రామిక కారిడార్లు తెలంగాణ ముఖచిత్రాన్ని మార్చనున్నాయి. రహదారులు అభివృద్ధికి సూచిక. గ్రామం నుంచి మండలానికి, మండలం నుంచి జిల్లాకు, జిల్లా నుంచి రాష్ట్ర రాజధానికి మెరుగైన రహదారి అనుసంధానం కల్పించేందుకు పనులు చేపట్టాం. ఆర్ అండ్ బీ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ పరిధిలో రూ. 6,294 కోట్లతో రహదారి పనులు చేపడుతున్నాం. ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. విద్యుత్ డిమాండ్ కూడా పెరిగింది. తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు రాకుండా ముందస్తు ప్రణాళికలతో పనిచేస్తున్నాం. ఈ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజల నుంచి కూడా సహకారం ఆశిస్తున్నాం. వీబీ జీ రామ్ జీలో ఎక్కువ పని దినాలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నాం" అని ముఖ్యమంత్రి గారు పేర్కొన్నారు.

# కాశీలో బాలాజీ ఆలయానికి 10 ఎకరాలు కేటాయించాలి

మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సభలో ఆయన తన వాగ్ధాటితో సభికులను ఉత్తేజపరిచారు. ప్రధాని మోదీ పాలన, దార్శనికత, దేశానికి అందిస్తున్న సేవలను వివరిస్తూనే, ఆంధ్రప్రదేశ్‌తో కేంద్ర ప్రభుత్వ బంధాన్ని బలంగా చాటిచెప్పారు. చంద్రబాబు ప్రసంగం ప్రారంభించకముందే రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆయనను ప్రత్యేకంగా అభినందించడం, ప్రసంగం ముగిశాక "వెరీ వెల్... వెరీ వెల్" అంటూ ప్రశంసించడం సభలో అందరి దృష్టినీ ఆకర్షించింది. చంద్రబాబు తన ప్రసంగాన్ని హర హర మహాదేవ్ అంటూ ఆధ్యాత్మిక కోణంలో ఆరంభించడం విశేషం.

'VKS' మంత్రం.. సరికొత్త నినాదం

ప్రధాని మోదీ ప్రస్థానాన్ని వివరిస్తూ చంద్రబాబు 'ఎఖా' అనే సరికొత్త మంత్రాన్ని ఆవిష్కరించారు. "ఎ అంటే మోదీ జన్మస్థలమైన వాద్‌నగర్, ఖ అంటే ఆయన కర్మభూమి అయిన కాశీ, ా అంటే ఆయన జన్మించిన సెప్టెంబర్ 17. ఈ 'ఎఖా' మంత్రం ప్రజాస్వామ్యంలో అత్యంత శక్తివంతమైనది. సానుకూల దృక్పథంతో కృషి చేస్తే ఎవరైనా అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చని మోదీ నిరూపించారు" అని చంద్రబాబు అన్నారు. సామాన్య కుటుంబంలో పుట్టి, రైల్వే స్టేషన్‌లో టీ అమ్ముతూ, కష్టపడి చదువుకుని దేశ ప్రధాని స్థాయికి ఎదగడం యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

అభివృద్ధి, సంక్షేమంలో మోదీ మార్క్

మోదీ నాయకత్వంలో గత పదేళ్లలో దేశంలో జరిగిన అభివృద్ధిని చంద్రబాబు అంకెలతో సహా వివరించారు. "మోదీ పాలనలో 25 కోట్ల మంది బహుముఖ పేదరికం నుంచి బయటపడ్డారు. 80 కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు, 12 కోట్ల కుటుంబాలకు మరుగుదొడ్లు, 4 కోట్ల మందికి గృహ వసతి కల్పించారు. ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగునీరు అందించాలన్నది ఆయన కల. పీఎం కిసాన్ కింద 11 కోట్ల మంది రైతులకు మధ్యవర్తులు లేకుండా నేరుగా వారి ఖాతాల్లోకి నగదు బదిలీ చేశారు" అని తెలిపారు. కరోనా మహమ్మారి సమయంలో 140 కోట్ల మంది ప్రజల ప్రాణాలను కాపాడటమే కాకుండా, 100 దేశాలకు ఉచితంగా వ్యాక్సిన్లు అందించి మానవత్వాన్ని చాటుకున్నారని ప్రశంసించారు.

ఆత్మనిర్భర భారత్ నుంచి సాంకేతికత వరకు

రక్షణ రంగంలో భారత్ సాధించిన ప్రగతిని చంద్రబాబు ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఒకప్పుడు రక్షణ పరికరాలను దిగుమతి చేసుకునేవాళ్లం. కానీ నేడు మనమే సొంతంగా తయారు చేసుకుంటున్నాం. స్పేస్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, సెమీకండక్టర్, క్వాంటమ్ టెక్నాలజీ వరకు అన్నింటిపైనా అవగాహన ఉన్న ఏకైక నేత మోదీ" అని కొనియాడారు. స్టార్టప్‌ల ద్వారా యువత ఉద్యోగాలు సృష్టించే స్థాయికి ఎదిగిందని, మహిళా సాధికారతకు -బేటీ బచావో- నుంచి -లఖ్‌పతి దీదీ- వరకు అనేక కార్యక్రమాలు చేపట్టారని గుర్తుచేశారు.

కాశీలో బాలాజీ ఆలయానికి స్థలం ఇవ్వండి

తన ప్రసంగంలో భాగంగా ఆయన అయోధ్య రామజన్మభూమి అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. దశాబ్దాలుగా నలుగుతున్న అయోధ్య వివాదాన్ని ప్రధాని నరేంద్ర మోదీ పరిష్కరించి, రామ మందిర కలను సాకారం చేశారని చంద్రబాబు కొనియాడారు. ఈ సందర్భంగా సభికులను ఉద్దేశించి "నేను చెప్పింది నిజమే కదా?" అని ప్రశ్నిస్తూ, అందరితో "జై శ్రీరామ్" అని గట్టిగా నినాదాలు చేయించారు. దీంతో వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్ ఒక్కసారిగా ఆ నినాదాలతో మార్మోగింది.

ఈ సందర్భంగా చంద్రబాబు ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. "నేను పవిత్రమైన తిరుమల శ్రీ బాలాజీ కొలువైన నేల నుంచి వచ్చాను. ఈ చారిత్రక కాశీ నగరంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించాలనుకుంటున్నాం. దీని కోసం 5 నుంచి 10 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌ను కోరుతున్నాను" అని అన్నారు. ఈ ప్రకటనకు సభికుల నుంచి భారీ స్పందన లభించింది. అయోధ్యలో రామమందిర నిర్మాణం చరిత్రాత్మకమని, వారసత్వ సంపదను కాపాడుతూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం మోదీకే సాధ్యమైందని చంద్రబాబు అన్నారు.

## ఏపీకి అండగా ఎన్డీఏ

ఎన్డీఏ కూటమి బంధం విడదీయరానిదని చంద్రబాబు స్పష్టం చేశారు. "అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్ర ప్రభుత్వం మాకు అండగా నిలిచింది. సహకార సమాఖ్య స్ఫూర్తి మాకు కేవలం నినాదం కాదు, అది మా రోజువారీ అనుభవం. మేం కలిసే ఉన్నాం, భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం. మన ఐక్యతే దేశానికి బలం" అని పునరుద్ఘాటించారు. సరైన సమయంలో, సరైన ప్రదేశంలో, సరైన నాయకుడు ఉండటం దేశానికి లభించిన గొప్ప అదృష్టమని, ఆ నాయకుడే నరేంద్ర మోదీ అని చంద్రబాబు తన ప్రసంగాన్ని ముగించారు. ఆయన ప్రసంగానికి సభికులు లేచి నిలబడి చప్పట్లతో అభినందనలు తెలిపారు.

# కేసీఆర్, కుటుంబ ఆస్తులపై రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు..

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆయన కుటుంబ ఆస్తులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఆరోపణలను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. కేసీఆర్‌కు 1,000 ఎకరాల ఫామ్‌హౌస్ ఉందంటూ ముఖ్యమంత్రి విషప్రచారం చేస్తున్నారని, ఇందుకు ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. కేసీఆర్‌కు ఉన్నది 1,000 ఎకరాలు కాదని, కేవలం 67 ఎకరాలు మాత్రమేనని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయాన్ని స్వయంగా ముఖ్యమంత్రే అసెంబ్లీ వేదికగా అంగీకరించారని ఆయన గుర్తుచేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ ముఖ్యమంత్రికి ఓ సవాల్ విసిరారు. "కేసీఆర్ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు మా కుటుంబం ఆస్తులపై పూర్తిస్థాయి విచారణకు మేము సిద్ధం. మరి పుట్టినప్పటి నుంచి మీ ఆస్తులపై విచారణకు మీరు సిద్ధమా?" అని రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవసాయాన్ని ప్రేమించే నిజమైన రైతు అని, ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనూ ఆయన సాగు చేశారని కేటీఆర్ గుర్తుచేశారు. కొందరు భూమిని ఒక వ్యాపార వస్తువుగా చూస్తే, కేసీఆర్ మాత్రం దానిని ఎంతో పవిత్రంగా భావిస్తారని పేర్కొన్నారు. చట్టబద్ధంగా కొనుగోలు చేసిన భూములపై అనవసర రాద్ధాంతం చేస్తూ రేవంత్ రెడ్డి 'సెల్ఫ్ గోల్' చేసుకుంటున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ తండ్రికి వందల ఎకరాల ఆస్తి ఉండేదని, చింతమడకలోని తమ పాత ఇంటిని ప్రభుత్వ పాఠశాల కోసం విరాళంగా ఇచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. 22ఏ బాధితులకు బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగడతామని ఆయన పునరుద్ఘాటించారు.

# పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధార వ్యాఖ్యలు చేస్తున్నారు

అమరావతి: ఏపీలో డీఎస్సీ నియామకాలపై వైసీపీ చేస్తున్న ఆరోపణలపై రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, టీడీపీ అధికార ప్రతినిధి అప్పసాని రాజేశ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. డీఎస్సీ ప్రక్రియ పూర్తయి ఏడాది గడిచిన తర్వాత, కూటమి ప్రభుత్వంపై బురద చల్లేందుకు వైసీపీ నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని అనిత మండిపడ్డారు. వైసీపీ అధినేత జగన్ పదే పదే ప్రెస్‌మీట్లు పెట్టి నిరాధారమైన వ్యాఖ్యలు చేయడం అలవాటుగా మార్చుకున్నారని, అసలు వాస్తవాలు ఏమిటో ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలే వీరికి తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. మరోవైపు, ఏపీపీఎస్సీ కుంభకోణం నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే వైసీపీ ఈ రాద్ధాంతం చేస్తోందని అప్పసాని రాజేశ్ ఆరోపించారు. డీఎస్సీ నియామకాలను అడ్డుకునేందుకు వైసీపీ నేతలు వేసిన 320 కేసులను న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. గత ఐదేళ్ల పాలనలో 'జాబ్‌లెస్ క్యాలెండర్'తో యువతను మోసం చేసిన జగన్, ఇప్పుడు అత్యంత పారదర్శకంగా జరిగిన డీఎస్సీపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

## రాజకీయాల్లో హుందాతనానికి ప్రతీక నాని..
# మంత్రి లోకేశ్ భావోద్వేగ నివాళి

అమరావతి: మాజీ ఉప ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ నేత ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) మరణం పట్ల రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లో హుందాతనానికి, రాజనీతికి ఆళ్ల నాని ప్రతీకగా నిలిచారని, ఆయన మరణంతో ఆంధ్రప్రదేశ్ ఒక గొప్ప వ్యక్తిని కోల్పోయిందని అన్నారు. ఏలూరులోని ఆళ్ల నాని నివాసానికి చేరుకున్న లోకేశ్, ఆయన పార్థివదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మీడియాతో మాట్లాడుతూ.. "ఆళ్ల నాని అన్న మరణవార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మంత్రిగా ఉన్న సమయంలో నేను ఎమ్మెల్సీగా శాసనమండలిలో ఉన్నాను. సభలో ఎన్నో అంశాలపై వాడివేడిగా చర్చించేవాళ్లం. కానీ, ఆయన ఏనాడూ వ్యక్తిగత దూషణలకు దిగలేదు. ప్రజా సమస్యలపై మాట్లాడటానికే సభ సమయాన్ని ఉపయోగించాలని బలంగా నమ్మిన వ్యక్తి ఆయన. రాజకీయాల్లో హుందాతనం ఎలా ఉండాలో ఆచరణలో చూపించారు" అని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా వివిధ హోదాల్లో ఆళ్ల నాని రాష్ట్రానికి చేసిన సేవలు చిరస్మరణీయమని లోకేశ్ కొనియాడారు. "ముఖ్యంగా, ప్రపంచం గజగజలాడిన కోవిడ్ మహమ్మారి సమయంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రిగా నాని అందించిన సేవలు మరువలేనివి. ఎన్నో సవాళ్లు, ఒత్తిళ్లు ఎదురైనా వాటిని అధిగమించి, ప్రజల ప్రాణాలను కాపాడటానికి, నమ్ముకున్న నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి ఆయన అహర్నిశలు శ్రమించారు" అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీలో ఆళ్ల నాని చేరిన సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ.. "మీరు క్రమశిక్షణ అనే పాఠశాలకు చెందినవారు. ఎప్పుడూ లక్ష్మణ రేఖ దాటని మీలాంటి వారిని చూసే మాలాంటి యువత రాజకీయాల్లోకి రావాలనుకుంటుంది అని నేను నాని అన్నతో చెప్పాను. అలాంటి గొప్ప వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరం" అని లోకేశ్ అన్నారు. ఆళ్ల నాని కుటుంబానికి తెలుగుదేశం పార్టీ తరపున, వ్యక్తిగతంగానూ ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆళ్ల నాని అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో నిర్వహిస్తున్నట్లు మంత్రి లోకేశ్ తెలిపారు. మంత్రి కొలుసు పార్థసారథి ఏలూరులోనే ఉండి అంత్యక్రియల ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం, టీడీపీ తరఫున ఆళ్ల నానికి ఘన నివాళులు అర్పిస్తున్నామని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొలుసు పార్థసారథి, డా. నిమ్మల రామానాయుడు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్, పలువురు ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు, టీడీపీ నాయకులు పాల్గొని ఆళ్ల నానికి నివాళులర్పించారు.

# ఆళ్ల నానికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నివాళి





ఏలూరు, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ::: మాజీ మంత్రి ఆళ్ల నానికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నివాళులు అర్పించారు. గురువారం ఉదయం ఆళ్ల నాని నివాసానికి వెళ్లిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అదే సమయానికి అక్కడకు వచ్చిన పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు , ఐటీ విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ తో కలిసి ఆళ్ల నాని పార్థివ దేహంపై పూలు చల్లి నివాళులర్పించారు. మంత్రి నారా లోకేష్, ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తో పాటు ఈ కార్యక్రమంలో మంత్రివర్యులు కొలుసు పార్థసారథి, నిమ్మల రామానాయుడు, ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొని, ఆళ్ల నానికి నివాళులు అర్పించి, నాని కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.

## "ప్రపంచ రోగి భద్రతా దినోత్సవం జరుపుకున్న జ్యోతి నర్సింగ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినిలు"




తాడేపల్లిగూడెం సెప్టెంబరు 17 (నేటి- శుభోదయ) ప్రపంచ రోగి భద్రత దినోత్సవం సందర్భంగా జ్యోతి స్కూల్ ఆఫ్ నర్సింగ్ నందు విద్యార్థులుచే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జ్యోతి నర్సింగ్ స్కూల్ ఆఫ్ కరస్పాండెంట్ దత్తు వెంకటేశ్వర తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగ్ స్కూల్ నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ బొమ్మ సెంటర్, డి ఎస్ చెరువు సెంటర్, విమలానగర్, వీకర్స్ కాలనీ తదితరు వీధుల్లో ర్యాలీ నిర్వహించి గట్టిగా రోగుల సేవ కొరకే శిక్షణ పొందుతున్నారని ఆయన తెలిపారు. రోగి భద్రత మా ప్రధాన లక్ష్యం అని ఏ ఆసుపత్రిలోనైనా రోగికి భద్రత కల్పించడం తోపాటు వాళ్ల కుటుంబాలకు రోగి యొక్క భద్రత మా బాధ్యత అని భరోసానిచ్చి నిరంతరం సేవ చేస్తామని ఈ విధంగా విద్యార్థులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ ర్యాలీలో కార్యక్రమంలో నర్సింగ్ స్కూల్ ట్యూటర్స్ సురేఖ, రేఖ, గాయత్రి ప్రియ, స్నేహ తదితరులు రోగికి భద్రత ఎలా కల్పించాలనేది వివరించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి నర్సింగ్ స్కూల్ కరస్పాండెంట్ దత్తు వెంకటేశ్వరరావు,ఇంచార్జ్ లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

## లక్ష్మీపురం అంగన్వాడీ భవనానికి మరమ్మతులు

**- జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ సేవా కార్యక్రమం**



చింతూరు, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :: జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చింతూరు మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్ర భవనానికి మరమ్మతులు చేపట్టారు. ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ చొరవతో అంగన్వాడీ భవనానికి అవసరమైన మరమ్మతులు చేయించారు. ఈ అంగన్వాడీ కేంద్రంలో సుమారు 20 మంది చిన్నారులతో పాటు గర్భిణీలు సేవలు పొందుతున్నారు. భవనం మరమ్మతుల కారణంగా అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు, గర్భిణీలకు మరింత సౌకర్యవంతమైన వాతావరణం ఏర్పడిందని స్థానికులు తెలిపారు. ప్రభుత్వ వ్యవస్థలతో పాటు ప్రజలకు అవసరమైన చోట తనవంతు సహాయం అందించాలనే ఉద్దేశంతో జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు ట్రస్ట్ ప్రతినిధులు తెలిపారు.చిన్నారుల ఆరోగ్యం, విద్య, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల మెరుగుదలకు తన వంతు సహకారం అందించడం సంతోషంగా ఉందని ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ జమాల్ ఖాన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లెల వెంకటేశ్వర్లు, మొహమ్మద్ జహంగీర్,పసుపులేటి సల్మాన్ రాజు,ఒబిలీనేని నర్సింహారావు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైన నరసాపురం జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని ఉమ్మడి తరుణవేణి




విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధికమలాకర్) ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం నరసాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని ఉమ్మడి తరుణవేణి జాతీయస్థాయి సబ్-జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైంది.

ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు విజయనగరం జిల్లా బొబ్బిలిలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో తరుణవేణి ప్రతిభ కనబరిచి, జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామోపాధ్యాయులు శ్రీ మేరుగు రమేష్ తెలిపారు.ఆయన మీడియాతో మాట్లాడుతూ మహారాష్ట్రలోని ఛత్రపతి శంభాజీనగర్ నందు ఈ నెల 27, 28, 29, 30 తేదీల్లో జరగనున్న జాతీయస్థాయి సబ్-జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలలో తరుణవేణి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నారని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన ఆంధ్రప్రదేశ్ సబ్-జూనియర్ బాలికలకు నరసాపురంలోనే ప్రత్యేక శిక్షణ శిబిరాన్ని నిర్వహించనున్నారని రాష్ట్రంనుండి వివిధ జిల్లాల నుంచి ఎంపికైన బాలికలు సెప్టెంబర్ 18 నుంచి 25వ తేదీ వరకు నరసాపురంలో వారం రోజులపాటు ప్రత్యేక శిక్షణ పొందనున్నారని గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థినిని జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యే స్థాయికి తీర్చిదిద్దిన వ్యాయామోపాధ్యాయులుగా శ్రీ మేరుగు రమేష్ ను ప్రముఖ నాయకులు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోటేటి సుబ్రహ్మణ్యేశ్వర రావు మరియు ఈ ప్రాంత ప్రజానీకం అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి ఎస్.శోభాలత సహచర ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు అభినందిస్తూ తన ప్రతిభను చాటిన విద్యార్థిని తరుణవేణికి శుభాకాంక్షలు తెలియజేస్తూ, జాతీయస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు తల్లి దండ్రులు తమ హర్షధ్వనాలతో సంతోషంతో అభినందనల వెల్లువను తెలియచేసారు.

# గుడివాడలో ఘనంగా ప్రధాని మోదీ 76వ జన్మదిన వేడుకలు

**-ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదానం ప్రారంభించిన ఎమ్మెల్యే రాము**

**-మోడీ చొరవతో అమరావతికి పునర్జీవం...వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు, పోలవరం నిర్మాణానికి మోడీ అండ**

**-=సీఎం చంద్రబాబు సైతం మోడీ పనితీరును పదేపదే ప్రస్తావిస్తారు**

-మోడీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు ప్రత్యేక గుర్తింపు:రావి, శ్రీకాంత్, బిజెపి నేతలు



గుడివాడ, సెప్టెంబర్ 17 నేటి శుభోదయ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలను గుడివాడలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని బీజేపీ మరియు యువమోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఏపీ ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఏపీ ఆక్వా కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తికొండ రాజబాబు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్‌తో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే రాము స్వయంగా భోజనం వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజలకు ఉపయోగపడే మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన యువమోర్చా నాయకులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ.. వికసిత్ భారత్ నిర్మాత, ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినం సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోడీ సహకారంతో విభజిత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందన్నారు. ఆయన చొరవతో అమరావతికి పునర్జీవం లభించిందని, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు అండగా నిలిచారని, పోలవరం నిర్మాణం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టులు, పరిశ్రమలు, మౌలిక వసతుల అభివృద్ధి జరుగుతోందని ఎమ్మెల్యే రాము అన్నారు. దేశ అభ్యున్నతి, ప్రజల సంక్షేమం కోసం ప్రధాని మోడీ నిరంతరం శ్రమిస్తున్నారని, సీఎం చంద్రబాబు సైతం పలు సందర్భాల్లో మోడీ పనితీరును, సానుకూల దృక్పథాన్ని ప్రస్తావిస్తుంటారని తెలిపారు. పార్టీ నాయకత్వ సమావేశాల్లో సీఎం చంద్రబాబు చెప్పే మోడీ స్ఫూర్తిదాయక ఆలోచనలను తామంతా ఆదర్శంగా తీసుకుంటున్నామని అన్నారు. విశ్వ గురువుగా గుర్తింపు పొందిన ప్రధాని మోడీ జన్మదిన వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు.ఏపీ ఎస్‌డబ్ల్యూసీ చైర్మన్ రావి, జనసేన ఇన్చార్జి శ్రీకాంత్, బిజెపి నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధి కోసం ప్రధాని మోడీ విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నారని అన్నారు. మోడీ పాలనలో ప్రపంచవ్యాప్తంగా భారతీయులకు ప్రత్యేక గుర్తింపు లభించిందని, భారతీయులుగా గర్వంగా చెప్పుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా మోడీ జన్మదిన వేడుకలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. భారతదేశాన్ని ప్రపంచ పటంలో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రధాని మోడీ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. మోడీ నాయకత్వంలో భారత్ అంతర్జాతీయంగా ప్రత్యేక గుర్తింపు సాధించిందని పేర్కొన్నారు. 25 ఏళ్ల ప్రజా జీవితంలో దేశ సేవకు ఆయన అందించిన సేవలను కొనియాడారు.గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, బిజెపి జిల్లా నాయకులు సురేష్ లక్ష్మీనారాయణ గాంధీ, యర్రపోతు అర్జున్, అంగడాల సతీష్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ సాయన పుష్పవతి, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ జోన్స్ దయానంద్, గుడివాడ బిజెపి టౌన్ అధ్యక్షుడు ఆర్కే,టిడిపి నాయకులు లింగం ప్రసాద్, చేకూరు జగన్మోహన్రావు, వేసపోగు ఇమ్మానుయేలు, కంచర్ల సుధాకర్, బిజెపి నాయకులు బోనం గోపిక, లింగం చిట్టిబాబు, టిడిపి నాయకులు రామదేని వేణుబాబు, రెడ్డి షణ్ముఖ, దేవరపల్లి కోటి, కోడూరి ప్రభు, బిజెపి నాయకులు వర్రీ నాగరాజు,జి . చక్రధర్, వాసుపల్లి రాంప్రసాద్, యువమోర్చా నాయకులు గాది ఫణి కుమార్, యువమోర్చా అధ్యక్షులు మక్కపాటి సాయి, డి . కుమారి, విజయ్ స్రవంతి, జనసేన నాయకులు దాసరి మహేష్, పలువురు కూటమి నాయకులు, ఏరియా హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు.



## నాలుగో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్రి మహోత్సవాలు

**-శ్రీ వీర గణపతి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చిన స్వామివారు**



గుడివాడ, సెప్టెంబర్ 17 నేటి శుభోదయ: పట్టణంలో ప్రసిద్ధిగాంచిన మెయిన్ రోడ్డు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. శ్రీ వీర గణపతి అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజలు చేశారు.ఉత్సవాల ఐదో రోజు శుక్రవారం శ్రీ పంచముఖ గణపతి అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇస్తారని ఆలయ కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు తెలిపారు. సాయంత్రం కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు జరుగుతాయని చెప్పారు చెప్పారు.22వ తేదీ మంగళవారం ఆలయ ప్రాంగణంలో లోక కళ్యాణార్థం శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు చేస్తున్నట్లు రాజేష్, వాసు తెలిపారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచుమర్తి శ్రీనివాసరావు, ముళ్ళపూడి రమణమూర్తి, విక్కుర్తి పోతురాజు, వీరమాచినేని శైలజ, చాపరాల విజయలక్ష్మి, సోసుపల్లి శారద, గొంతుపల్లి కనకదుర్గ, గణపతి శాస్త్రి, దేవస్థాన సిబ్బంది నారాయణ పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## "వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్న వడ్డీ"



తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 17 (నేటి-శుభోదయ) వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో గురువారం తాడేపల్లిగూడెం వైసీపీ ఇన్చార్జ్ వడ్డీ రఘురాం నాయుడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వడ్డీ మాట్లాడుతూ ఆక్వా రైతులు పడుతున్న కష్టాలు, ఆక్వాఫీడ్ ధరలు మళ్లీ పెరగడం తదితర విషయాలపై చర్చించడం జరిగిందని ఆయన తెలిపారు. ఇటీవల నిర్వహించిన నియోజకవర్గ స్థాయి టౌన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు మండలాల ఐడెంటి కార్డులు డిస్ట్రిబ్యూషన్ పంపిణీ మరియు మండల విస్తృతస్థాయి సమావేశాలు సక్సెస్ అవడం జరిగిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న వైఫల్యాలను అదే స్పీడుతో ప్రజల్లోకి తీసుకువెళ్లి వైఫల్యాలను వివరించి మన పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ఆయన అన్నారు. తాడేపల్లిగూడెంలో వైసీపీ జెండా ఎగరవేసి మీకు కానుకగా ఇస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసి తీరుతామని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామస్థాయి నుండి పార్టీని బలపరిచి రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడులా పనిచేసి పార్టీని అధికారంలోకి తీసుకు రావడానికి శక్తివంతన లేకుండా కృషి చేయాలని ఈ సందర్భంగా తెలిపారు. తాడేపల్లిగూడెంలో వైసిపి బలంగా ఉందని ఇటీవల జరిగిన విస్తృతస్థాయి సమావేశాలలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన తెలిపారు.

## బైరెడ్డి రాజశేఖరరెడ్డి సేవలను కొనియాడిన మంత్రి ఎన్ ఎం డి ఫరూక్




నంద్యాల, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ::: నంద్యాల టెక్కె వ్యవసాయ మార్కెట్ యార్డులో గురువారం పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసి అనంతరం రైతులనుద్దేశించి ప్రశంగించిన రాష్ట్ర న్యాయ శాఖ, మైనారటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డిని ప్రశంసలతో ముంచేత్తారు. ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీకి రెండు సార్లు పార్టీ అధ్యక్షులుగా బైరెడ్డి రాజశేఖరరెడ్డి చేసిన సేవలు గొప్పవని, బైరెడ్డి జిల్లా టీడీపీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో ఏ రైతుకు కష్టం వచ్చినా ఆ రైతు ఇంటికి వెళ్లి టీడీపీ తరుపున సహాయం చేసి అండగా నిలిచారని, తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం ఎంతో క్రమశిక్షణతో, మచ్చలేకుండా పనిచేసి కార్యకర్తలకు భరోసాగా బైరెడ్డి ఉండేవారని, ఆలాంటి క్రమశిక్షణ గల టీడీపీ నాయకత్వం పార్టీకి అవసరం అన్నారు. బైరెడ్డి రాజశేఖరరెడ్డి కూతురు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కూడా ఈ రెండున్నర ఏళ్ల పదవిలో నంద్యాలలోనే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకొని, మంచి పార్లమెంటరియన్ గా పనిచేస్తున్నారని, టీడీపీ బలోపేతంకు, కార్యకర్తలకు పనిచేయడంలో, అందుబాటులో బైరెడ్డి శబరి సేవలు వారి తండ్రి బైరెడ్డి రాజశేఖరరెడ్డిని గుర్తు చేస్తున్నాయని మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ రైతుల మధ్య పొగిడి ప్రసంగించడం త్వరలో స్థానిక ఎన్నికల సమయంలో నంద్యాలలో చర్చ నియాంసంగా మారింది.

## రాజకీయాల్లో హుందాతనానికి ప్రతీక ఆళ్ల నాని

**- ఆళ్ల నాని కుటుంబానికి పార్టీ పరంగా, వ్యక్తిగతంగా అండగా ఉంటాం**

**- ఆళ్ల నాని పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించిన మంత్రి నారా లోకేష్**



ఏలూరు, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, " నేటి శుభోదయ" ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల కో ఆర్డినేటర్ ) ::: ఆంధ్రప్రదేశ్ ఒక మంచి వ్యక్తిని కోల్పోయిందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఉపముఖ్యమంత్రి, టీడీపీ నేత ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) పార్థివదేహానికి మంత్రి నారా లోకేష్ ఘన నివాళులర్పించారు. గురువారం ఏలూరులోని ఆళ్ల నాని నివాసానికి చేరుకున్న లోకేష్, ఆళ్ల నాని పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నాని కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ "ఆళ్ల నాని మృతి బాధాకరం. ఆంధ్ర రాష్ట్రం ఒక మంచి వ్యక్తిని కోల్పోయింది. నాని అన్న మంత్రిగా ఉన్న సమయంలో నేను ఎమ్మెల్సీగా ఉన్నాను. సభలో అనేక అంశాలపై ఆయనతో చర్చించేవాడిని. అయితే ఏనాడూ వ్యక్తిగత విమర్శలకు వెళ్లకుండా హుందాతనంగా ఆయన వ్యవహరించేవారు" అని లోకేష్ తెలిపారు."రాజకీయాల్లో రాజనీతి ఉండాలని బలంగా నమ్మిన వ్యక్తి ఆళ్ల నాని అన్న. వ్యక్తిగత దూషణలకు ఆయన ఎప్పుడూ దూరంగా ఉండేవారు, ప్రజలు మనకు ఇచ్చిన అవకాశాన్ని ప్రజల సమస్యల గురించి మాట్లాడేందుకే ఉపయోగించాలనే భావనతో ఆయన ఉండేవారు" అని చెప్పారు."ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా, మంత్రిగా, ఉపముఖ్యమంత్రిగా ఆళ్ల నాని సమాజానికి చేసిన సేవలు చరస్మరణీయం. ముఖ్యంగా కోవిడ్ సమయంలో ఆరోగ్య శాఖ మంత్రిగా ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకోవాలి. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వాటిని అధిగమించి ప్రజలకు సేవ చేయాలని, నమ్ముకున్న నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి నాని అన్న" అని పేర్కొన్నారు.తెలుగుదేశం పార్టీలో ఆళ్ల నాని చేరిన సమయంలో తాను ఆయనతో చెప్పిన విషయాలను మంత్రి గుర్తుచేశారు. "ఐదు సంవత్సరాలుగా మిమ్మల్ని దగ్గరుండి చూసిన వ్యక్తిని. మీరు ఎప్పుడూ లక్ష్మణ రేఖ దాటే వ్యక్తి కాదు. క్రమశిక్షణ అనే పాఠశాల మీది. మీలాంటి వ్యక్తులు రాజకీయాల్లో నడుచుకునే తీరును చూసి మాలాంటి యువత రాజకీయాల్లోకి రావాలని చెప్పాను" అని లోకేష్ తెలిపారు. అలాంటి మంచి వ్యక్తి ఈరోజు తమ మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమన్నారు. ఆళ్ల నాని కుటుంబానికి తెలుగుదేశం పార్టీ పరంగా, వ్యక్తిగతంగా ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. నాని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వ లాంఛనాలతో ఆళ్ల నాని అంత్యక్రియలు జరుగుతున్నాయని మంత్రి నారా లోకేష్ తెలిపారు. మంత్రి కొలుసు పార్థసారథి అక్కడే ఉండి అంత్యక్రియలకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం, తెలుగుదేశం పార్టీ తరపున ఆళ్ల నానికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆళ్ల నాని ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి నారా లోకేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు కొలుసు పార్థసారథి, డా. నిమ్మల రామానాయుడు, ఎంపీ పుట్టా మహేష్ కుమార్, జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), చింతమనేని ప్రభాకర్, మద్దిపాటి వెంకటరాజు, సొంగా రోషన్ కుమార్, పత్సమట్ల ధర్మరాజు, ఏపీ ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు జనసేన ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు, ఏపీ భవన నిర్మాణ, ఇతర నిర్మాణాల కార్పొరేషన్ చైర్మన్ వలవల బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.



## 'ఇంద్రకీలాద్రి పై ఘనంగా సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం'




విజయవాడ, సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ):-శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కారణ జన్ముడు. తారకాసుర సంహారం కోసం జన్మించినవాడు. సుబ్రహ్మణ్య ఆరాధన వలన మానవులకు శక్తి యుక్తులు సమకూరుతాయిని విశ్వాసం.సుబ్రహ్మణ్యేశ్వరుడు సర్పరూపుడు కావడంవల్ల, సర్పగ్రహాలైన రాహుకేతువులు సుబ్రహ్మణ్య స్వామి ఆధీనంలో ఉంటారని, అందువల్ల సుబ్రహ్మణ్య ఆరాధనం, సుబ్రహ్మణ్య పూజ సర్వ శుభాలనిచ్చి, రాహుకేతు దోషాలకు కూడా పరిహారంగా భావించబడుతోందని పురాణోక్తి.షష్టి నాడు శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణం జరిపించడం, వీక్షించడం వలన అవివాహితులకు వివాహ సంబంధ ఆటంకాలు తొలగి వివాహాలు జరిగి, సత్సంతానం కలుగుతుందని పెద్దలు చెబుతున్నారు. విశిష్టమైన ఇంద్రకీలాద్రి క్షేత్రంలో షష్టి రోజున సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణం జరిపించిన వారికి సత్సంతాన ప్రాప్తి, రాబోయే తరాలవారికి కూడా సంతానలేమి లేకుండా వంశాభివృద్ధి జరుగుతుందని భక్తుల విశ్వాసం. షష్టిని పురస్కరించుకుని గురువారం ఉదయం మంగళవాయిద్యములు, వేదపండితుల మంత్రోచ్చారణాల నడుమ శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కళ్యాణం శాస్త్రోక్తముగా నిర్వహించారు.ఈ సేవలో విచ్చేసిన భక్తులు పూజలో పాల్గొని, శ్రీ వల్లీ దేవసేన సమేత స్వామివార్ల కళ్యాణం తిలకించారు.

## "మంచి ఆప్తుడిని కోల్పోయాం: మాజీ డిప్యూటీ సీఎం కొట్టు"



తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 17 (నేటి-శుభోదయ) మాజీ ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని మృతి పట్ల మాజీ డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శనివారపుపేటలోని ఆళ్ల నాని స్వగృహానికి వెళ్లిన కొట్టు సత్యనారాయణ ఆయన భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ఆళ్ల నాని తనకు మంచి ఆప్తుడని, చిన్న వయసులోనే ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు. ఆరోగ్యశాఖ మంత్రిగా పనిచేస్తూ ఆ పదవికి వన్నె తెచ్చారని పేర్కొన్నారు. కరోనా సమయంలో ప్రజల రక్షణ కోసం నాని చేపట్టిన పలు కార్యక్రమాలను దగ్గరుండి చూశానని తెలిపారు. వైఎస్సార్‌సీపీ బలోపేతంలోనూ ఆళ్ల నాని కీలక పాత్ర పోషించారని కొట్టు సత్యనారాయణ గుర్తు చేశారు. నాని వంటి మంచి నాయకుడిని కోల్పోవడం పార్టీకి, ప్రజలకు తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ గాజుల గోపీకృష్ణ, పెంట కిరణ్, సిర్రపు శాంతకుమార్, తగరంపూడి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన ఎంవీ.పాలెం మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్



ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ::: ఖమ్మం రూరల్ మండలంలోని ఎంవీ.పాలెం మాజీ సర్పంచ్, సిపిఎం నాయకులు తుమ్మల సురేష్ రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పాలనకు ఆకర్షితులై కాంగ్రెస్ గూటికి చేరారు. గురువారం కూసుమంచి లోని క్యాంప్ కార్యాలయంలో తుమ్మల సురేష్ కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి మంత్రి పొంగులేటి ఆహ్వానించారు. ప్రధానంగా తన గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన, మంత్రి పొంగులేటి సారథ్యం నచ్చి కాంగ్రెస్ లో చేరినట్లు ఈ సందర్భంగా తుమ్మల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు తోట వీరభద్రం, మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, సర్పంచ్ లు పాపా నాయక్, అంబేద్కర్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## చింతూరులో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం చూపాలి

**ఎంపీడీవోకు దళిత కుటుంబ సంక్షేమ సంఘం వినతి**



చింతూరు, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ::: చింతూరు గ్రామ పంచాయతీ పరిధిలోని పలు కాలనీల్లో నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని కోరుతూ దళిత కుటుంబ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. చింతూరులోని బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, దొల్లల బజారు, మెడికల్ కాలనీ తదితర ప్రాంతాల్లో మురుగునీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సంఘం ప్రతినిధులు తెలిపారు. మురుగునీరు నిల్వ ఉండటంతో దోమల బెడద, దుర్వాసనతో పాటు వ్యాధుల వ్యాప్తి ప్రమాదం ఉందన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసి, మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను కోరారు.

## హెచ్ఐవి/ ఎయిడ్స్ పరీక్షలు, చికిత్స తదితర కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలి

**హెచ్ఐవి/ ఎయిడ్స్ బాధితుల గుర్తింపుకి పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేయండి : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



అనంతపురము, సెప్టెంబర్ 17 నేటి శుభోదయ : అనంతపురం జిల్లాలో హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణలో భాగంగా జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్షించి సదరు కార్యక్రమాలను పకడ్బందీగా ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గు రువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఛాంబర్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే.వెంకటేశ్వర్లు, జిల్లా లెప్రసీ ఎయిడ్స్ క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ జయలక్ష్మి, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి హెచ్ఐవి/ఎయిడ్స్ విభాగం) నిర్దేశించిన 95-95-95 లక్ష్యాలను చేరుకునేందుకు సూక్ష్మ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు.హెచ్.ఐ.వి.తో జీవిస్తున్నవారిలో 95 శాతం మందిని గుర్తించటం.. హెచ్ఐవి నిర్ధారణ అయినవారిలో 95 శాతం మందికి హెచ్ఐవి చికిత్స అందించటం. హెచ్ఐవి కి చికిత్స పొందుతున్న వారిలో 95 శాతం మందికి వైరస్ అణచివేయబడటం. ఇందులో భాగంగా ఇప్పటికే హెచ్ఐవి ఉందని గుర్తించిన వారి యొక్క డేటాను విశ్లేషించి, హెచ్ఐవి తో ప్రభావితమైన ప్రాంతాలు, వర్గాలు, వృత్తి, విద్యార్హతలు తదితర విషయాలు గుర్తించి, వాటి ఆధారంగా హెచ్.ఐ.వి పరీక్షలు నిర్వహించడం ద్వారా 95-95-95 లక్ష్యాలను చేరుకునేలా ప్రణాళిక రూపొందించాలని, అందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. జిల్లాలో సదరు అంశంపై హెచ్ఐవి, ఎయిడ్స్ బారిన పడిన వారిని గుర్తించే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టి వారం పది రోజుల్లో పూర్తి చేసేలా బృహత్తర కార్యక్రమం కొరకు ప్రణాళికలు సిద్ధం చేసి అమలు చేయడానికి సాధ్యా సాధ్యాలు పరిశీలించి నివేదించాలని, ఇందుకు సంబంధించి ఇతర శాఖల సహకారం, ప్రచార కార్యక్రమాల సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకట రత్నం, సూపర్వైజర్ వెంకట రమణ, క్లస్టర్ ప్రివెన్షన్ అధికారి ఈవి.రమణ, సహయోగి రమేష్, ఎయిడ్స్ నియంత్రణ సిబ్బంది నారాయణ స్వామి, రమేష్, ప్రాజెక్టు మేనేజర్లు నరేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి నిత్య శ్రామికుడు

**ప్రజలకు నిరంతర సేవకుడు డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**

**ఈరోజు ముందస్తుగా పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీడీపీ శ్రేణులు**

**నేడు నియోజవర్గ వ్యాప్తంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు,పలు సేవా కార్యక్రమాలు కొనసాగింపు**

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం..**



అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 17 నేటి శుభోదయ: పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి జన్మదిన వేడుకలను టీడీపీ శ్రేణులు గురువారం ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో టీడీపీ శ్రేణులు ఏర్పాటు చేసిన కేక్ ను డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కట్ చేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి శ్రేణులు సామకోటి ఆదినారాయణ, గంగాధర్ నాయుడు, ఓబులేసు ,శ్రీరామ్ రెడ్డి, రామాంజనేయులు, పలువురు టీడీపీ, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.....ఆపదలో నేనున్నానంటూ అండగా నిలిచే నేస్తం పల్లెన్న....నియోజకవర్గ ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను ఉన్నానంటూ భరోసా కల్పించడం డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సేవా తత్వానికి నిదర్శనమని టీడీపీ శ్రేణులు పేర్కొన్నారు. ఎవరైనా మృతి చెందినా, ప్రమాదంలో గాయపడినా, ఇల్లు కాలిపోయినా లేదా ఏదైనా ఆపదలో ఉన్నామని సమాచారం అందినా వెంటనే స్పందించి బాధిత కుటుంబాలను పరామర్శించి అండగా నిలిచే వ్యక్తిగా పల్లె రఘునాథ్ రెడ్డిని కొనియాడారు.గత 28 ఏళ్ల రాజకీయ, సామాజిక ప్రస్థానంలో పేదల వివాహాలు, విద్యార్థుల విద్య, ప్రమాదాలు, ఆపదల్లో ఉన్న కుటుంబాలకు తనవంతు సహాయాన్ని అందిస్తూ అనేక మందికి అండగా నిలిచారని టీడీపీ శ్రేణులు తెలిపారు. నియోజకవర్గంలో కష్టాల్లో ఉన్న సుమారు 75 వేల మందికి పైగా పేద ప్రజలకు రూ.8 కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించినట్లు వారు పేర్కొన్నారు.విద్యాదాతగా ప్రత్యేక గుర్తింపురాజకీయాల్లోకి రాకముందు విద్యారంగంతో అనుబంధం కలిగిన డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, విద్య ద్వారా వెనుకబడిన ప్రాంతాల యువతకు అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ ద్వారా అనేక విద్యాసంస్థల స్థాపనకు కృషి చేశారు. సంస్థాగత వివరాల ప్రకారం శ్రీ బాలాజీ ఎడ్యుకేషనల్ సొసైటీ 1991లో డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమై, జూనియర్ కళాశాలలు, డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఇంజినీరింగ్, విద్యా కోర్సులతో సహా పలు విద్యా సంస్థలను నిర్వహిస్తోంది. విద్యారంగంలో ఆయన చేసిన సేవలకు పలు జాతీయ, అంతర్జాతీయ పురస్కారాలు లభించినట్లు విద్యాసంస్థల అధికారిక వివరాలు పేర్కొంటున్నాయి. రాజకీయ ప్రస్థానంలో అనేక మైలురాళ్లు.డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి 1999లో నల్లమాడ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. అనంతరం ప్రభుత్వ చీఫ్ విప్‌గా బాధ్యతలు నిర్వహించారు. 2007లో శాసనమండలి సభ్యుడిగా ఎన్నికయ్యారు. 2009లో తొలి సారిగా ఏర్పాటు అయిన పుట్టపర్తి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2014లో మరోసారి పుట్టపర్తి నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికై చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో ఐటీ, సమాచార-ప్రజా సంబంధాలు, తెలుగు భాషా-సంస్కృతి, ఎన్ఆర్ఐ సాధికారత-సంబంధాలు, మైనారిటీ సంక్షేమం తదితర 5 శాఖలకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.



### పల్లె కుటుంబం నుంచి ప్రజాసేవ కొనసాగింపు

పల్లె రఘునాథ్ రెడ్డి రాజకీయ, సామాజిక సేవా ప్రస్థానాన్ని కొనసాగిస్తూ 2024లో ఆయన కోడలు పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం పల్లె కుటుంబం ప్రజా సేవలో కొనసాగుతూ నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని టీడీపీ శ్రేణులు పేర్కొన్నారు. ప్రజలతో మమేకమై... సేవే లక్ష్యంగా.విద్యారంగం, రాజకీయాలు, సామాజిక సేవల ద్వారా పుట్టపర్తి ప్రాంత ప్రజలతో సుదీర్ఘ అనుబంధాన్ని కొనసాగిస్తున్న డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి జన్మదినం సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.

## ఆలింకో సౌజన్యంతో 454 మంది దివ్యాంగులకు 1,194 సహాయ పరికరాల పంపిణీ

**కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ**




అనంతపురం బ్యూరో సెప్టెంబర్ 17 నేటి శుభోదయ: అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ పరికరాలను అందజేసే కార్యక్రమం గురువారం అనంతపురం నగరంలోని ఎం.వై.ఆర్. కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించారు. భారత ప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏ ఎల్ ఐ ఎం కో ద్వారా అమలు చేస్తున్న ఏడి ఐపి వయోశ్రీ యోజన పథకాలలో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు సహాయ పరికరాలను పంపిణీ చేశారు.- అనంతపురం నియోజకవర్గానికి చెందిన 454 మంది దివ్యాంగులకు మొత్తం 1,194 సహాయ పరికరాలను పంపిణీ చేశారు. వీటి విలువ సుమారు రూ.70 లక్షలు. బ్యాటరీతో నడిచే మూడు చక్రాల సైకిళ్ళు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, చేతికర్రలు, సి.పి. చైర్లు, వాకర్లు తదితర సహాయ పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.అదేవిధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కార్యక్రమంలో భారీ కేక్‌ను కట్ చేసి, ప్రధానమంత్రి జన్మదిన వేడుకలను నిర్వహించారు. సేవా కార్యక్రమాలతో ప్రధానమంత్రి జన్మదినాన్ని జరుపుకోవడం స్ఫూర్తిదాయకమని ఎంపీ పేర్కొన్నారు-.ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమానికి తమ వంతు కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. దివ్యాంగులకు అవసరమైన సహాయ పరికరాలు అందించడం ద్వారా వారి రోజువారీ జీవనంలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించి, మరింత స్వతంత్రంగా మరియు ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు తోడ్పాటు అందించవచ్చని పేర్కొన్నారు.ఎంపీ తన సొంత నిధుల నుంచి రూ.5 లక్షలు వెచ్చించి ఐదుగురు దివ్యాంగులకు మోటార్ సైకిళ్లను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు 300 మంది లబ్ధిదారులకు రూ.70 లక్షల విలువైన వినికిడి పరికరాలను జూ= నిధుల ద్వారా అందించేందుకు కృషి చేసినట్లు పేర్కొన్నారు. అనంతపురం జిల్లా దివ్యాంగుల సంఘం అధ్యక్షులు సంబంధిత అధికారుల విజ్ఞప్తి మేరకు దివ్యాంగుల భవనం కోసం స్థలం రిజర్వేషన్‌కు రూ.10 లక్షల నిధులు కేటాయించేందుకు కూడా ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు. అనంతపురం జిల్లాలోని ప్రతి దివ్యాంగుడి సంక్షేమం, అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ స్పష్టం చేశారు. 2025 సంవత్సరంలో అనంతపురం జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఏ ఎల్ ఐ ఎం కో ఆధ్వర్యంలో దివ్యాంగులు, వయోవృద్ధుల గుర్తింపు, కొలత శిబిరాలను నిర్వహించినట్లు ఎంపీ తెలిపారు. ఆయా శిబిరాల్లో గుర్తించిన అర్హులైన లబ్ధిదారులకు దశలవారీగా సహాయ పరికరాలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని దివ్యాంగులకు పెద్ద సంఖ్యలో లబ్ధి చేకూరేలా అర్హులైన వారిని ఎంపిక చేయడానికి కేంద్ర స్థాయిలో ప్రత్యేకంగా కృషి చేసిన పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణకి దివ్యాంగులు దివ్యాంగుల సంఘం నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అనంతపురం నియోజకవర్గానికి సంబంధించిన సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమం పూర్తయిన అనంతరం, మిగిలిన నియోజకవర్గాలకు సంబంధించిన పరికరాలు అందుబాటులోకి వచ్చిన వెంటనే అక్కడ కూడా పంపిణీ కార్యక్రమాలను నిర్వహిస్తామని ఎంపీ తెలిపారు.




దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేరేలా ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, సంబంధిత ప్రభుత్వ శాఖలు ఏ ఎల్ ఐ అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పథకం నిజమైన విజయాన్ని సాధించేది అది అర్హులైన లబ్ధిదారుడి వరకు చేరినప్పుడేనని, అందువల్ల దివ్యాంగులు వయోవృద్ధుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయ పరికరాలను అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

## రైతుద్రోహి చంద్రబాబు..

**తీవ్ర కరువుతో రైతుల వలసలు..**

**రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి జలదీక్షకు పోలీసుల అడ్డంకి...వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి తరలిన దీక్ష.**

**వేలాదిగా తరలివచ్చిన రైతులు...సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) మద్దతు**

**పేరూరు డ్యాంతో పాటు నియోజకవర్గంలోని చెరువులన్నింటికీ నీళ్లివ్వాలని డిమాండ్**



అనంత పురం బ్యూరో సెప్టెంబర్ 17 నేటి శుభోదయ: రాప్తాడు నియోజకవర్గంలో రైతుల సమస్యలపై రాజకీయ పోరాటం మళ్లీ వేడెక్కింది. పేరూరు డ్యాంతో పాటు నియోజకవర్గంలోని చెరువులన్నింటినీ నింపాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అనంతపురంలో జలదీక్ష నిర్వహించారు. హంద్రీనీవా సీఈ కార్యాలయం ఎదుట దీక్షకు ఏర్పాట్లు చేయగా పోలీసులు అడ్డుకున్నారు. అనుమతులు లేవని, టెంట్లు ఏర్పాటు చేయవద్దని పోలీసులు పేర్కొన్నారు.దీంతో దీక్షా శిబిరాన్ని పక్కనే ఉన్న వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయానికి తరలించారు. అక్కడే దీక్ష కొనసాగించారు. కార్యక్రమానికి రాప్తాడు నియోజకవర్గం నుంచి రైతులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వామపక్ష పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు.పేరూరు నింపితే.. మేం ఎన్నికల్లో పోటీ చేయం జలదీక్షలో ప్రకాష్ రెడ్డి చేసిన సవాల్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పేరూరు డ్యాంతో పాటు రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీళ్లిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము పోటీ చేయబోమని ప్రకటించారు. ప్రభుత్వానికి, ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఈ సవాల్ చేస్తున్నట్లు తెలిపారు. 'మాట తప్పం.. మేము వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వారసులం' అని అన్నారు. రైతులపై ప్రేమ ఉంటే పేరూరు డ్యాంను నింపాలని కోరారు.నియోజకవర్గంలోని ప్రతి చెరువుకూ నీళ్లివ్వాలని డిమాండ్ చేశారు. అలా చేస్తే రాజకీయంగా తాము ఎక్కడా అడ్డురామని స్పష్టం చేశారు.రైతుల సమస్య పరిష్కారమే తమ ప్రధాన డిమాండ్ అని పేర్కొన్నారు.ఉమ్మడి అనంతపురం జిల్లాలో బోర్లు, చెరువులు ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రకాష్‌రెడ్డి అన్నారు. పంటలు నష్టపోతున్నాయని, పొలాలు బీటలు వారుతున్నాయని తెలిపారు. పశుగ్రాసం అందుబాటులో లేక పశువులను అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. చెరువుల్లో నీళ్లు లేకపోతే భూగర్భ జలాలు ఎలా పెరుగుతాయని ప్రశ్నించారు.రైతులకు సాగునీరు, పశువులకు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో కరువు పరిస్థితులను దష్టిలో ఉంచుకుని ముందస్తు ప్రణాళిక అవసరమన్నారు. పేరూరు డ్యాంకు నీటిని విడుదల చేయడంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్య పరిష్కారానికి నీటి లభ్యతను పెంచాలని కోరారు.హంద్రీనీవా కాలువకు చేపట్టిన లైనింగ్ పనులపై ప్రకాష్‌రెడ్డి విమర్శలు చేశారు. లైనింగ్ కారణంగా భూగర్భ జలాలపై ప్రతికూల ప్రభావం పడుతోందని ఆరోపించారు. గతంలో తాము ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నీటి విడుదల, వినియోగంపై సమగ్రంగా సమీక్ష చేయాలని కోరారు. గతేడాది జిల్లాకు 56 టీఎంసీల నీటిని తీసుకొచ్చామని ప్రజాప్రతినిధులు చెబుతున్నారని గుర్తుచేశారు. అయితే పేరూరు డ్యాంకు ఎందుకు నీటిని విడుదల చేయలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో పేరూరు డ్యాంకు రెండు టీఎంసీల నీటిని కేటాయిస్తూ జీవో ఇచ్చారని తెలిపారు. ఆ నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తుంగభద్ర డ్యాం నుంచి పీఏబీఆర్ డ్యాంకు నీటిని విడుదల చేయాలని ప్రకాష్ రెడ్డి కోరారు. అక్కడి నుంచి కుడికాలువ కింద ఉన్న చెరువులకు నీటిని అందించాలని డిమాండ్ చేశారు. హంద్రీనీవా ద్వారా పేరూరు డ్యాంకు నీళ్లు తీసుకురావాలని కోరారు. హంద్రీనీవా కాలువ కింద ఉమ్మడి జిల్లాలోని చెరువులన్నింటినీ నింపాలని అన్నారు. ఈ డిమాండ్లతోనే శాంతియుతంగా జలదీక్ష చేపట్టినట్లు తెలిపారు. రైతుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు. నీటి లభ్యత పెరిగితే వ్యవసాయంతో పాటు పశుపోషణకు కూడా ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాల కోసం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నందుకే తనకు దీక్షలు గుర్తొచ్చాయని పరిటాల సునీత చేసిన విమర్శలను ప్రకాష్‌రెడ్డి తిప్పికొట్టారు. రైతుల సమస్యలపై గత రెండున్నరేళ్లుగా పోరాటాలు చేస్తున్నామని చెప్పారు. పెనుకొండలో జరిగిన ఘటనల నుంచి ఇప్పటివరకు వివిధ సమస్యలపై ఆందోళనలు కొనసాగిస్తున్నామని తెలిపారు. తనపై, తన కుటుంబ సభ్యులపై 19 కేసులు నమోదయ్యాయని ఆరోపించారు. ప్రజల తరపున గొంతెత్తుతున్నందుకే కేసులు పెట్టారని విమర్శించారు. అయినా రైతుల సమస్యలపై వెనక్కి తగ్గేది లేదన్నారు.జలదీక్షకు సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) నాయకులు మద్దతు తెలిపారు. రాప్తాడు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు కూడా భారీగా హాజరయ్యారు. దీక్షా శిబిరం రైతులు, నాయకులతో కిక్కిరిసింది.రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. పేరూరు డ్యాం, హంద్రీనీవా, పీఏబీఆర్ నీటి అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చాయి. రైతుల సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. పోరాటాల ద్వారానే ప్రభుత్వం దృష్టికి సమస్యలను బలంగా తీసుకెళ్లగలమని వారు పేర్కొన్నారు. హంద్రీనీవా సీఈ వెంకటరత్నంను కలిసి వినతిపత్రం అందజేశారు. పేరూరు డ్యాంకు నీటిని విడుదల చేయాలని కోరారు. రాప్తాడు నియోజకవర్గంలోని చెరువులను నీటితో నింపాలని విజ్ఞప్తి చేశారు.



# ఆటల్లో ఉత్సాహం.. పోటీల్లో ప్రోత్సాహం



పులిచెర్ల, సెప్టెంబరు 17 (నేటి శుభోదయ): 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి పులిచెర్ల మండలంలోని 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక క్రీడా పోటీలు గురువారం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభమయ్యాయి. ఎంపీపీ సురేంద్రనాథ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య ప్రారంభించారు. మండలంలోని ఏడు ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయన్నారు. క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు పాఠశాల హెచ్ఎం శ్రీవాణి,ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాదరాడలో వరుస దొంగతనాలు నివారించండి మహా ప్రభో..!!

దొంగల అలజడితో నిద్రలేని రాత్రులు గడుపుతున్న గ్రామస్తులు..రైతులు..!

రైతు సంఘం నాయకులు తోరాటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీడియా ముందు బాధితులు ఆవేదన..!



కోరుకొండ, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె);తూర్పు గోదావరి జిల్లా కోరుకొండ మండలం గాదరాడ గ్రామంలో గత కొన్ని నెలలుగా వరుస దొంగతనాలు జరుగుతుండటంతో గ్రామ ప్రజలు, రైతులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నామని రైతు సంఘం నాయకులు తోరాటి శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం గాదరాడ గ్రామంలో బాధితులతో కలిసి ఆయన మీడియాతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాత్రివేళల్లో దొంగలు విచ్చలవిడిగా విజృంభిస్తూ గ్రామీణుల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నారన్నారు. గ్రామంలో నిత్యం ఇళ్లను గుల్ల చేయడమే కాకుండా, రైతులు, పేద ప్రజల జీవనాధారమైన గేదెలు, కోళ్లు, ద్విచక్ర వాహనాలు (బైకులు), పంట పొలాల్లో మోటార్లు మరియు ఇంట్లోని విలువైన వస్తువులను దోచుకుపోతున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారు. లక్షల రూపాయల విలువైన ఆస్తులను పోగొట్టుకోవడంతో బాధితులు తీవ్ర ఆర్థిక శోకంలో మునిగిపోయారు. ఒకవైపు ఆర్థికంగా నష్టపోవడం, మరోవైపు దొంగల భయంతో రాత్రుళ్ళు కంటిమీద కునుకు లేకుండా కాలం వెళ్లదీయాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై ఇప్పటికే స్థానిక పోలీసులకు, అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి, రాత్రివేళల్లో ప్రత్యేక పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. దొంగల ముఠాను పట్టుకుని, తమ గ్రామానికి తగిన రక్షణ కల్పించి, ప్రజల ప్రాణ ఆస్తులకు భద్రతగా నిలబడాలని గాదరాడ గ్రామస్తులు వేడుకుంటున్నారు. అధికారులు స్పందించాలని లేనియెడల జిల్లా ఎస్.పి., డి. ఐ. జి. స్థాయి అధికారులను కలిసి ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

## పోషణపై అవగాహన.. ఆరోగ్యంపై శ్రద్ధ



పులిచెర్ల, సెప్టెంబర్ 17,(నేటి శుభోదయ) : పోషణ మాసోత్సవాల్లో భాగంగా పులిచెర్ల వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ వాణి శ్రీదేవి మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండేందుకు రోజువారీ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయలు, పప్పుదినుసులు, పాలు, గుడ్లు, చిరుధాన్యాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. మునగాకులో ఐరన్ అధికంగా ఉంటుందని, ఇంటివద్దే రసాయన రహితంగా ఆకుకూరలు, కూరగాయలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఏపీఎం కుమారస్వామి మాట్లాడుతూ పోషకాహారంపై అవగాహనను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని సూచించారు. ఫుడ్ స్టాల్ ఏర్పాటు చేసి చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయల ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమం లో సూపర్‌వైజర్లు విజయలక్ష్మి, సుహాసిని, ఎంఎస్ అధ్యక్షురాలు పద్మ, ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ రమేష్,అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులకు యూరియా అందించాలి

: ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్




ఏలూరు, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :::మిర్చి రైతులకు తక్షణమే యూరియా అందించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. గురువారం ఏలూరు అన్నే భవనంలో యూరియా సమస్యపై ఆయన మాట్లాడారు. కుకునూరు, వేలేరుపాడు మండలాల్లో మిర్చి పంట సాగు చేస్తున్న రైతులకు యూరియా అందించకపోవడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ముంపు ప్రాంత మండలాల భూములకు పరిహారం చెల్లించాము అనే పేరుతో ఆ ప్రాంతంలో ఎరువుల ఆన్లైన్ బుకింగ్ ను నిలిపివేయడం దారుణమని విమర్శించారు. పంటలు సాగు చేసుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు మిర్చి సాగుకు సన్నద్ధమయ్యారని, వారికి మరో జీవనోపాధి లేదని ఈ పరిస్థితుల్లో మిర్చి పంట సాగు చేసుకుంటున్న రైతులకు ఆధార్ కార్డు ఆధారంగా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి ఎకరా సాగుకు 6నుండి 10 బస్తాల వరకు యూరియా అవసరం ఉంటుందని చెప్పారు. జిల్లాలో యాప్ ద్వారా ఎరువులు అమ్మకాలు వలన కౌలు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఎల్ నినో ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో పంటల సాగుకు అవకాశం లేదని, పంటలు సాగు చేసుకునే అవకాశం ఉన్న ప్రాంతాల్లో ప్రభుత్వమే ఎరువులు అందించకుండా ఇబ్బందులకు గురి చేయడం తగదన్నారు. రైతులకు, కౌలు రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంచి అందించాలని కోరారు. రైతులకు ఎరువులు అందించకపోతే ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# ప్రపంచ తీరప్రాంత పారిశుధ్య దినోత్సవం

– పెదపట్టపాలెం తీరంలో

ఘనంగా 'స్వచ్ఛ సాగర్ – సురక్షిత సాగర్'

ఒంగోలు (కొత్తపట్నం), సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ::: ప్రపంచ తీరప్రాంత శుభ్రత వారోత్సవాలను పురస్కరించుకుని గురువారం ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం మడనూరు పంచాయతీ పరిధిలోని పెదపట్టపాలెం సముద్ర తీరంలో 'స్వచ్ఛ సాగర్ – సురక్షిత సాగర్' కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. మత్స్యకార సంక్షేమ మండలి, ఆంధ్రప్రదేశ్ పర్యావరణ పరిరక్షణ సమితి, హైదరాబాద్‌లోని కేంద్ర ప్రభుత్వ సంస్థ 'ఇన్కాయిస్' సంయుక్త ఆధ్వర్యంలో ఈ బృహత్తర పారిశుధ్య కార్యక్రమం జరిగింది.

### ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు

ఈ కార్యక్రమంలో సుమారు 11 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, స్థానిక యువత, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ప్రకాశం జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు, ఈతముక్కల జెడ్పీ ఉన్నత పాఠశాల స్కౌట్ మాస్టర్ రవిచంద్ర నేతృత్వంలో స్కౌట్ విద్యార్థులు తీర పారిశుధ్యంలో చురుగ్గా పాల్గొన్నారు. వీరితో పాటు ఒంగోలులోని పేస్ ఇంజనీరింగ్ కళాశాల, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల మరియు ఆంధ్రకేసరి విద్యా కేంద్రం విద్యార్థులు తీరప్రాంతాన్ని శుభ్రపరచడంలో భాగస్వాములయ్యారు. ఉదయం




10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సాగిన ఈ శ్రమదానంలో విద్యార్థులు, యువత తీరంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించి తీరాన్ని పరిశుభ్రంగా మార్చారు.

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు మాట్లాడుతూ, సముద్ర తీరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా పర్యావరణ సమతుల్యతను కాపాడటమే కాకుండా మత్స్య సంపదను, సముద్ర జీవులను రక్షించుకోవచ్చని తెలిపారు. 'స్వచ్ఛ సాగర్ – సురక్షిత సాగర్' యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ఈ తరహా పారిశుధ్య కార్యక్రమాలు కేవలం వారోత్సవాలకే పరిమితం కాకుండా నిరంతరం సాగాలని స్కౌట్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొణిజేటి వెంకట శేషారావు పిలుపునిచ్చారు.

### పాల్గొన్న ప్రముఖులు

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన శాఖ అధికారి శ్రీమన్నారాయణ, జిల్లా టూరిజం ఆఫీసర్ రవికుమార్, సాగర్ మిత్ర మత్స్య శాఖ డైరెక్టర్, మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర కార్యదర్శి తిరుపతి, ఇన్కాయిస్ స్టేట్ ఆఫీసర్ వివేకానంద స్వామి, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆంధ్ర ప్రాంత ప్రచారక్ ఆదిత్య, ఆంధ్రప్రదేశ్ పర్యావరణ పరిరక్షణ సమితి రాష్ట్ర నాయకులు, కొత్తపట్నం, మడనూరు, పెదపట్టపాలెం గ్రామాలకు చెందిన ప్రజలు, యువకులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో తీరప్రాంత పరిశుభ్రత కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేసిన విద్యార్థులకు, స్వచ్ఛంద సేవకులకు కేంద్ర ప్రభుత్వ సంస్థ 'ఇన్కాయిస్' తరపున ప్రశంసా పత్రాలను అందజేశారు.



## ప్రధాని 'మోదీ' జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాలతో అట్టహాసంగా నిర్వహించిన రామసేన అధ్యక్షులు 'కంబాల'..!

– 'కంబాల' సీఎండీ లేఅవుట్ వద్ద భారి స్థాయిలో రక్తదాన శిబిరం..

– రక్తదానం చేసిన నాయకులు, అభిమానులు, కార్యకర్తలు..

– ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ కాకినాడ జిల్లా ఇంచార్జ్ ఆకుల శ్రీధర్



కోరుకొండ, సెప్టెంబర్ 17: నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె,);ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు సందర్భంగా గోకవరం--తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద గురువారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గం బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, సంజీవని వాలంటరీ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ కాకినాడ జిల్లా ఇన్‌చార్జి ఆకుల శ్రీధర్, యువ మోర్చా జిల్లా ఇంచార్జ్ మాదేపల్లి కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరైయారు. ఆకుల శ్రీధర్, కంబాల శ్రీనివాసరావు, కళ్యాణ్ కలిసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కంబాల శ్రీనివాసరావు, కళ్యాణ్ లతో పాటు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు శిఖరం పాల్గొని, రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశం ఆకుల శ్రీధర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా కంబాల శ్రీనివాసరావు గోకవరం సీఎండీ లే అవుట్ లో రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయంమన్నారు. ఆయన పిలుపు మేరకు అభిమానులు కార్యకర్తలు నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్ని రక్తదానం చేయడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. మూడు నియోజకవర్గంల్లో కంబాల శ్రీనివాసరావు చేస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా ఆయనను స్ఫూర్తిగా తీసుకోని, కంబాల శ్రీనివాసరావు చేసిన సేవ కార్యక్రమాలను అభినందించారు. నరేంద్ర మోడీ దేశానికి శ్రీరామరక్ష అని, ఆయన పుట్టినరోజు సందర్భంగా ప్రతి ఒక్కరు ఇంట్లో దీపాన్ని వెలిగించి, ఆయనకు ఆశీర్వాదం అందించాలని పిలుపునిచ్చారు. అలాగే రక్తదానం ప్రాధాన్యతను, అత్యవసర సమయాల్లో రక్తం అందుబాటులో ఉండటం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని, సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. రక్తదానం అత్యంత విలువైన మానవతా సేవ అని, మనం స్వచ్ఛందంగా అందించే రక్తం ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను నిలబెట్టేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. రక్తదానం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. నరేంద్ర మోడీ స్ఫూర్తితో నిర్వహిస్తున్న ఇటువంటి కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామని కంబాల శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన డోనర్స్ కి సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

## టీడీపీలోకి వైసీపీకి చెందిన 30 కుటుంబాలు



మాచర్ల : ఆర్ సి ఇన్చార్జి సెప్టెంబర్ 17; నేటి శుభోదయ: మాచర్ల పట్టణంలోని 9వ వార్డుకు చెందిన వైసీపీకి చెందిన 30 కుటుంబాలు ఆ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం మాచర్ల మార్కెట్‌యార్డులో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సమక్షంలో వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కజ్జం సైదయ్య, యెనుముల కేశవరెడ్డి, యాగంటి మల్లికార్జునరావు, కొమెర దుర్గారావు, కంభంపాటి అనిల్‌కుమార్, బృంగా రమణారావు, పోలూరి నరసింహారావు, గరిణే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యా గణపతి అలంకరణ



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి సెప్టెంబర్ 17; నేటి శుభోదయ: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా మాచర్లలోని శ్రీ సీతారామ గణేష్ సేవా కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడు గురువారం రాత్రి విద్యా గణపతిగా భక్తులకు దర్శనమిచ్చాడు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన గణపతిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం సమీపంలోని చిన్న రామాలయం వద్ద గణేష్ సేవా కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా బుధవారం గణనాథుడిని వన గణపతిగా, గురువారం రాత్రి విద్యా గణపతిగా ప్రత్యేకంగా అలంకరించారు. విద్యా గణపతి అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి. గణనాథుడిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో శ్రీ సీతారామ గణేష్ సేవా కమిటీ నిర్వాహకులు బత్తెనపాటి వాసవిదత్, ఓరుగంటి పురుషోత్తం, నాగరాజు, చంద్రపట్ల సాయి, భార్గవ్, రాజు, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వకర్మ జయంత్యుత్సవాల్లో ఎమ్మెల్యే జూలకంటి

కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు సమకూరుస్తామని హామీ



మాచర్ల :ఆర్సి ఇన్చార్జి సెప్టెంబర్ 17; నేటి శుభోదయ : పట్టణంలోని షరాబు బజారులో గురువారం శ్రీ విశ్వకర్మ భగవానుడి జయంత్యుత్సవాలను విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం పెద్దలు ఎమ్మెల్యే జూలకంటికి ఘన స్వాగతం పలికారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన శ్రీ విశ్వకర్మ భగవానుడి విగ్రహానికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మాట్లాడుతూ.. గతంలో విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీ మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ఇప్పటికే కేటాయించినట్లు తెలిపారు. త్వరలోనే కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను కూడా సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.విశ్వకర్మ జయంతి సందర్భంగా సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంభోజు వేణు, డాక్టర్ కేపీ చారి, బ్రమార చారి, శ్రీనివాస చారి, జిల్లెపల్లి కృష్ణ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ రక్షకుడు ప్రధాని మోదీ

ప్రపంచంలో యుద్ధ వాతావరణం ఉన్నా దేశాన్ని

సమర్థంగా నడిపిస్తున్నారు: ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి




మాచర్ల : ఆర్ సి ఇన్చార్జి సెప్టెంబర్ 17; నేటి శుభోదయ మాచర్ల: ప్రపంచవ్యాప్తంగా యుద్ధ వాతావరణం నెలకొని అల్లకల్లోల పరిస్థితులు ఉన్నప్పటికీ భారతదేశాన్ని సమర్థవంతంగా నడిపిస్తూ దేశ రక్షకుడిగా ప్రధాని నరేంద్ర మోదీ నిలుస్తున్నారని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం మాచర్ల పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్‌లో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్ అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ముందుగా ప్రధాని మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానిగా నరేంద్ర మోదీ అందిస్తున్న పాలనను స్వర్ణ పాలనగా అభివర్ణించారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నప్పటికీ దేశ ప్రజలపై భారం పడకుండా పెట్రోల్ ధరలను నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి, పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు అందిస్తూ రాష్ట్రానికి అండగా నిలుస్తోందని తెలిపారు. మాచర్ల నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ ద్వారా సుమారు రూ.800 కోట్ల మేర నిధులు కేటాయించారని చెప్పారు. అలాగే మాచర్ల పట్టణంలో అమృత్ పథకం ద్వారా బుగ్గవాగు నుంచి ప్రతి ఇంటికీ తాగునీరు అందించే కార్యక్రమానికి రూ.146 కోట్లు మంజూరయ్యాయని పేర్కొన్నారు.అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోదీ భారతదేశ ప్రతిష్టను మరింత పెంచుతున్నారని జూలకంటి అన్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ సమావేశంలో భారత్ తరపున కీలక అంశాలను ప్రస్తావిస్తూ దేశ ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లారని తెలిపారు.కార్యక్రమం అనంతరం ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కంబాల' రక్తదానం శిబిర కార్యక్రమంలో బూరుగుపూడి నుంచి మహిళా సంఘాలు నాయకురాలు చింతల కోమలి..!



కోరుకొండ, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజును పురస్కరించుకుని బిజెపి రాష్ట్ర నాయకులు కంబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదానం శిబిర కార్యక్రమంలో బూరుగుపూడి నుంచి మహిళా సంఘాలు నాయకురాలు చింతల కోమలి మరియు కొంతమంది యువతతో రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. రక్తదానం చేశారు. రక్తదానం చేయడం ఎంతో మంచి కార్యక్రమని, ఆపదలో ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుందని కోమలి పేర్కొన్నారు. ఇలాంటి మహత్తర కార్యక్రమంలో మాకు కూడా భాగస్వామ్యం కల్పించిన మానవతావాది, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు కు ధన్యవాదాలు చెప్పుకుంటూన్నామన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లను కంబాలు శ్రీనివాస్ చేతుల మీదుగా తీసుకోవడం జరిగిందని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ప్రత్యేకమైన జ్యూసులు, ఫలాలు అందించి, అభినందించినట్లు కోమలి తెలియజేసారు.



## స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంతో ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన- తూర్పు ఎమ్మెల్యే గద్దె




విజయవాడ, సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ):-స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంతో ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం జెడి నగర్ రామాలయం వద్ద స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జోనల్ కమిషనర్ కె. షమ్మీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం ద్వారా ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యతను ప్రతి ఒక్కరిలో కల్పించవచ్చని అన్నారు. స్వచ్ఛత అనేది కేవలం ప్రభుత్వ శాఖల బాధ్యత మాత్రమే కాదని, ప్రజల భాగస్వామ్యంతోనే పరిశుభ్రమైన నగరాన్ని నిర్మించగలమని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, వీధులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు, తడి, పొడి వ్యర్థాలను వేరు చేసి పారిశుద్ధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. ప్రజలు స్వచ్ఛతా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని విజయవాడను పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మూమినేని ప్రసాద్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాల నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఇన్‌చార్జ్ రామారావు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, నగరపాలక సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు మాచర్లలో ప్రజాదర్బార్



మాచర్ల :ఆర్ సి ఇన్చార్జి సెప్టెంబర్ 17 ; నేటి శుభోదయ :ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా మాచర్ల వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేసి పరిష్కారం కోసం వినతులు సమర్పించవచ్చని పేర్కొంది. ప్రజలు తమ సమస్యలను స్పష్టంగా అర్జీలో పొందుపరచాలని సూచించింది. అర్జీలకు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతితో పాటు ఫోన్ నంబర్‌ను జత చేసి అందించాలని కార్యాలయం కోరింది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను ప్రజాదర్బార్‌లో తెలియజేయాలని విజ్ఞప్తి చేసింది.

## "అభివృద్దే ప్రథమ ధ్యేయం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్"



తాడేపల్లిగూడెం సెప్టెంబర్ 17 (నేటి- శుభోదయ) నియోజకవర్గ అభివృద్ధి చేయంగా నిరంతరం కృషి చేస్తున్నారని ఎంపీపీ కట్టు బోయిన వెంకటలక్ష్మి అన్నారు. ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ఆదేశాల మేరకు గురువారం మండలంలోని పలు గ్రామాలలో దర్శిపర్రు, వల్లూరు పల్లి, బి.కొండేపాడు, మీన వల్లూరు, రామచంద్రపురం, చింతపల్లి గ్రామాలలో రూ 1.11 కోట్లతో సిసి రహదారులు, డ్రైనేజీలు, కాలువ రేవు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక సదుపాయాలకు ప్రభుత్వం ప్రధమ ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి మరియు పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో గ్రామాలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిత్యం శ్రమిస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ కు ప్రత్యేకకృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ముప్పిడి సరోజినీ, ఇంచార్జ్ ఎంపీడీవో ముప్పిడి వెంకటేష్, జనసేన మండల అధ్యక్షులు పుల్లా బాబి, జనసేన నాయకులు మైలవరపు పెదబాబు, ద్వారకాతిరుమల ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు కసిరెడ్డి మధులత, జనసేన నాయకులు కట్టుబోయిన కృష్ణ ప్రసాద్, దర్శిపరు నీటి సంఘం అధ్యక్షులు కోలా మార్కండేయులు, టీడీపీ నాయకులు కోడే కాళీ, ఆయా గ్రామాల ఎంపీటీసీ లు,కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## "ప్రధాని మోదీ ప్రారంభించిన సెమీకాన్ ఇండియా

### 2026 కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని తిలకించిన ఏపీ నిట్ ఆచార్యులు, విద్యార్థులు"




తాడేపల్లిగూడెం సెప్టెంబర్17 (నేటి- శుభోదయ) : సెమీకండక్టర్ చిప్ తయారీకి ప్రపంచానికి కొత్త విశ్వసనీయమైన ప్రదేశాలు అవసరమని, ఆ అవసరాన్ని తీర్చేందుకు భారత్ సిద్ధమవుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. న్యూఢిల్లీలో గురువారం ఆయన ప్రారంభించిన సెమీకాన్ ఇండియా--2026 కార్యక్రమాన్ని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్) ఆచార్యులు, విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా తిలకించారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్.వి.రమణారావు ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి, డీన్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ డాక్టర్ వి.సందీప్ సహకారంతో సంస్థ ప్రాంగణంలోని సెమినార్ హాలులో ప్రత్యేకంగా భారీ స్క్రీన్‌ను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. సెమీకండక్టర్ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, భవిష్యత్ సాంకేతిక అవకాశాలపై ప్రధానమంత్రి ప్రసంగాన్ని ఆచార్యులు, విద్యార్థులు ఎంతో ఆసక్తిగా వీక్షించారు. ఏపీ నిట్‌లో జరిగిన కార్యక్రమాన్ని సి2ఎస్ ప్రాజెక్టు ప్రధాన పరిశోధకులు, ఆచార్యులు డాక్టర్ కిరణ్ కుమార్ గుర్రాల, సహ-ప్రధాన పరిశోధకులు, ఆచార్యులు డాక్టర్ పులి కిషోర్ కుమార్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెమీకాన్ ఇండియా--2026 ద్వారా భారతదేశంలో సెమీకండక్టర్ తయారీ, చిప్ డిజైన్, పరిశోధన, నైపుణ్యాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. ముఖ్యంగా పరిశోధక విద్యార్థులకు సెమీ కండక్టర్ రంగంలో వస్తున్న నూతన అవకాశాలు, సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహనను పెంపొందించేందుకు ఈ కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సెమీకండక్టర్ రంగం, చిప్ డిజైన్, తయారీ, పరిశోధనతో పాటు భవిష్యత్ సాంకేతిక అవకాశాలపై సెమీకాన్ ఇండియా--2026 కార్యక్రమం ఆచార్యులు, విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించిందని చెప్పారు. తమకు రూ కోటి విలువ చేసే సి2ఎస్ ప్రాజెక్ట్ మంజూరుచేయటంతో పాటు, భారత ప్రభుత్వం ఇప్పటికే ఏపీ నిట్ విద్యా సంస్థకు ఎంతో విలువైన డిజైన్ సాఫ్ట్వేర్లు, వివిధ రకాల ఎఫ్.పి.జి.ఏ బోర్డులు, పరికరాలను, విఎల్ఎస్ఐ చిప్ డిజైన్ కు తోడ్పడే పరికరాలను అందించిందని తెలిపారు. పరిశోధక విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని సెమీ కండక్టర్ తయారీ రంగానికి కావాల్సిన సాంకేతిక నైపుణ్యాలను, చిప్ డిజైన్ పై అవగాహనను పెంపొందించుకోవాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు డాక్టర్ రోమియో, పరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో సుమారు 5 వేలమందికి నిత్యాన్నదాన కార్యక్రమం



విజయవాడ, సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ):-64వ డివిజన్ లోని కండ్రికలో శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో 8వ గణపతి మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 4వ రోజు అయిన గురువారం నిర్వాహకులు కాకొల్లు రవికుమార్ అధ్వర్యంలో తెల్లవారుజామున వినాయకుని కి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కె.రవికుమార్ మాట్లాడుతూ శ్రీ సిద్ధిబుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి చవితి నవరాత్రి ఉత్సవాలను ఈ నెల 14వ తేదీ నుండి 23వ తేదీ వరకు ప్రతిరోజు తెల్లవారుజాము నుంచి వినాయకుని కి ప్రధాన అర్చకులు విశేష పూజలు నిర్వహిస్తారని తెలిపారు. వినాయకుడు విఘ్నాలను తొలగించి, విజయాలను ప్రసాదించే దేవుడని, ప్రతి శుభకార్యానికి గణనాథుడి పూజతో శ్రీకారం చుట్టడం మన సంస్కృతిలో ప్రత్యేకమైన సంప్రదాయమని అన్నారు. వినాయక చవితి పర్వదినం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. గణనాథుడి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల జీవితాల్లో ఉన్న అన్ని విఘ్నాలు తొలగి అభివృద్ధి, విజయాలు చేకూరాలని శ్రీ వినాయకుడిని వేడుకున్నాను అని రవికుమార్ అన్నారు. శ్రీ లక్ష్మీగణేష్ ఫ్రెండ్స్ సర్కిల్ అధ్వర్యంలో 8సంవత్సరాల నుండి చవితి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వామి వారి

### సేవకు శ్రీ లక్ష్మీ గణేష్ ఫ్రెండ్స్

సర్కిల్ కమిటీ సభ్యులు, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మధ్యాహ్నం నిర్వహించిన నిత్యాన్నదాన కార్యక్రమాన్ని కాకొల్లు రవికుమార్ ప్రారంభించి భక్తులకు వడ్డించారు. సాయంత్రం 6:30 గం.లకు శ్రీ సాయిబాబా చాలీసా పారాయణం, సాయి భక్త బృందం వారిచే భజన సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి బాబా భక్తులు, స్థానిక భక్తులు, భక్త బృందం సభ్యులు, పెద్ద ఎత్తున విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అల్లు మహేష్, పొలిశెట్టి చంద్ర శేఖర్, పల్లెల రవి, అల్లు నరేంద్ర,తోట సత్యనారాయణ,తోట వెంకట ప్రసాద్,పట్టేం శెట్టి నాగమణి,ఇ. హరికృష్ణ రెడ్డి, స్థానిక భక్తులు తదితరులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముస్లిం మైనార్టీ సమస్యల పరిష్కారానికి కృషి ...



### ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీల సంక్షేమ కమిటీ బృందం వెల్లడి.

అనంతపురం బ్యూరో సెప్టెంబర్17 నేటి శుభోదయ : రాష్ట్రంలోని ముస్లిం క్రిస్టియన్ తదితర మైనార్టీ ప్రజల సమస్యలను పరిష్కరించే విధంగా ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనార్టీల సంక్షేమ కమిటీ కృషి చేస్తుందని చైర్మన్ మహమ్మద్ నాసిర్ అహ్మద్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో ఉమ్మడి జిల్లాల నుండి వచ్చిన మైనారిటీ ప్రజల నుండి వివిధ సమస్యలతో కూడిన వినితులను కమిటీ బృందం స్వీకరించింది. వినతుల స్వీకరణ అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ సమావేశంలో కమిటీ చైర్మన్ ముహమ్మద్ నాసిర్ అహ్మద్ ఈ సందర్భంగా పాత్రికేయులతోమాట్లాడుతూ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ముస్లిం మైనార్టీల స్థితిగతులపై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి ప్రభుత్వపరంగా సమస్యల పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీ ల సంక్షేమం కమిటీ అధికారికంగా ఏర్పాటు అయిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా కమిటీ పర్యటించి ముస్లిం మైనారిటీ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే విధంగా కృషి చేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ వారి ప్రత్యేక చొరవతో జిల్లాలో రెండు రోజులపాటు కమిటీ బృందం పర్యటించి వివిధ సమస్యలను గుర్తించడం జరుగుతుందన్నారు. స్వీకరించిన సమస్యలను జిల్లా కలెక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించి తదుపరి ప్రభుత్వానికి ఆయా సమస్యల పరిష్కారానికి నివేదిస్తామని చైర్మన్ స్పష్టం చేశారు. నేటి ఉదయం అనంతపురం శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో మైనార్టీ విద్యార్థులకు 4 శాతం రిజర్వేషన్ అమలు తీరు , మైనార్టీల ఉన్నత విద్యలో ప్రవేశ వివరాలు అలాగే హాస్టల్ వసతుల కల్పన ఇతర విద్యాభివృద్ధి సంబంధిత అంశాలపై యూనివర్సిటీ ఛాన్సర్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థిని విద్యార్థుల ద్వారా సమస్యలను తెలుసుకోవడం జరిగిందని మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు తదితర సమస్యలు చర్యలు అవసరమని తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యంగా బిప్రభుత్వం నుండి అర్హులకు అందాల్సిన ప్రభుత్వ పథకాల లబ్ధి కళాశాలలో పాఠశాలలో విశ్వవిద్యాలయాల్లో ముస్లిం మైనార్టీల విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై కమిటీ ప్రత్యేక దృష్టిని సారించిందన్నారు. అలాగే విద్యార్థుల కు ఉపకార వేతనాల మంజూరు విశ్వవిద్యాలయంలో రానున్న అటల్ బిహారీ మిషన్ అమలు అంశాల గురించి చర్చించడం జరిగింది అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో మైనార్టీ విద్యార్థుల కొరకు ఏడెకరాల భూమిలో హాస్టల్ నిర్మాణానికి సంబంధించి సుమారు రూ.40 కోట్లతో హాస్టల్ వసతి కొరకు ప్రధానమంత్రి జన వికాస్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. ఈ విషయంలో కమిటీ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా హాస్టల్ నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకుంటుందని చైర్మన్ తెలిపారు. వక్ఫ్ ఆస్తుల కుచట్టపరమైన రక్షణ తో పాటు మసీదు, చర్చిలకు సంబంధించిన భూ వినియోగ ధ్రువీకరణ పత్రం రెవెన్యూ శాఖ ద్వారా మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పేద మైనార్టీ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధి అవకాశాలు కల్పించడానికి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను అమలు చేయడానికి రాజకీయాలకు అతీతంగా ఆయా సమస్యలను ప్రభుత్వానికి కమిటీ ద్వారా నివేదిస్తుందన్నారు. గార్లదిన్నె, గుంతకల్లు, కదిరి ప్రాంతంలోని విద్యార్థులకు సంబంధించిన అంశాలను పరిశీలించి ఆయా సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామని చైర్మన్ తెలిపారు. అంతకుముందు స్థానిక అర్బన్ ఎమ్మెల్యే మరియు కమిటీ మెంబర్ దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మాలోలా, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ రామ సుబ్బారెడ్డి, మైనార్టీ కార్పొరేషన్ ఈ.డీ.కమిటీ సభ్యులను కలిసి వివిధ సమస్యలతో కూడిన వినతులను అందజేసిన ముస్లిం మైనార్టీ క్రిస్టియన్ సంఘాలు పలు రాజకీయ పార్టీల ప్రతినిధులప్రతినిధుల వివరాలు ఇలా ఉన్నాయి. కె.ఎం. షకీల్ షఫీ- ఇబ్రహీం, మసీదు పెద్దలు -కదిరి యునైటెడ్ ముస్లిం జేఏసీ నాయకులు జాఫర్, తాజ్, సూఫీ ఖాజా 4. ఆవాజ్ నాయకులు వలి ఎం ఎం డి ఇమామ్ వలి. ఐ ఎం ఎం భాష ఐడల్ యూత్ మూమెంట్ సంఘం కనగానపల్లి షఫీ. రుద్రంపేట మసీదు జిక్రియ మొహమ్మద్ నూర్. ఏపీ జె సి స్కూల్ బృందం . ఆల్ మేవా షేక్షావలి జిలాన్ దావూద్ ఫక్రుద్దీన్,జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ బాబా ఫక్రుద్దీన్ వలి పలువురువైయస్సార్ కాంగ్రెస్ మైనార్టీ నాయకులు మాజీ మేయర్ వసీం, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏకేఎస్ ఫయాజ్, మాజీ కార్పొరేటర్ సైఫుల్లా , మాజీ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ ఖమర్ తదితరులు పాల్గొన్నారు

## నరేంద్ర మోదీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన స్వప్న



అనంత పురం సెప్టెంబర్ 17 నేటి శుభోదయ : భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా, "ఆశీర్వాద కా దియా" ఈరోజు సాయంత్రం దీపాలను వెలిగించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న తుల్జాపూర్ స్వప్న .చైర్ పర్సన్, ఆంధ్రప్రదేశ్ వీరశైవ లింగాయత్/ లింగ బలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్, తెలుగు మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. ప్రధానమంత్రి మోదీ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## కోటికేశవరంలో ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన సంబరాలు జరిపిన బిజెపి మండల అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్.!

### ఆశీర్వాద దీపం వెలిగిద్దాం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు..!!




కోరుకొండ, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె) ;భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజును పురస్కరించుకుని కోరుకొండ మండలం కోటికేశవరం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు అడపా సుధీర్ ఆధ్వర్యంలో 'ఆశీర్వాద దీపం వెలిగిద్దాం' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో సుదీర్ఘ కాలం దేశసేవలో కొనసాగాలని, దేశం మరింత పురోగతి సాధించాలని సుధీర్ కుమార్ ఆకాంక్షించారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లలో.. దేవాలయాల వద్ద దీపాలు వెలిగించారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఏ.పీ.ఆర్. చౌదరి, కూటమి నాయకులు కోర్పు నరేంద్ర కుమార్, ముంద్రు హరిబాబు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## అందరం కలిసికట్టుగా పనిచేయాలి

## కార్పొరేషన్ ఎన్నికలకు సమష్టి కార్యాచరణతో సిద్ధం కావాలి

### - ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమా



విజయవాడ, సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ):- గవర్నర్‌పేట ×ఎ ప్యాలెస్‌లో ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన సెంట్రల్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) , ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గద్దె అనురాధ, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, చైర్మన్ లు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ విజయవాడ నగరానికి పూర్వవైభవాన్ని తీసుకురావడం మనందరి బాధ్యత అని, ప్రజల సహకారంతో అందరం కలిసికట్టుగా పనిచేసి విజయవాడను మరింత అభివృద్ధి చేసుకోవాలని, ఐదేళ్ల వైసీపీ పాలనలో విజయవాడ నగర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, పారిశుద్ధ్యం సక్రమంగా లేకపోవడం, గుంతలతో నిండిన రోడ్లు, మౌలిక వసతుల కొరతతో నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విజయవాడ అభివృద్ధిని తిరిగి గాడిలో పెట్టామని అన్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పార్కులు, నదుల సుందరీకరణతో పాటు నగరాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. విజయవాడ నగర అభివృద్ధికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం, వివిధ అవార్డులు లభించడం సంతోషకరమని అన్నారు. ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేయడం వల్లే ఈ గుర్తింపు సాధ్యమైందని తెలిపారు. రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఎవరు ఎన్ని సీట్లలో పోటీ చేస్తున్నారన్నది ముఖ్యం కాదని, విజయవాడ అభివృద్ధి ఒక్కటే మన ప్రధాన లక్ష్యమని బొండా ఉమా అన్నారు.

వ్యక్తిగత ఆశలు, అభిప్రాయాలకు అతీతంగా పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయాలను ప్రతి ఒక్కరూ గౌరవించి, కూటమి అభ్యర్థుల విజయానికి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ఇటీవల జరిగిన లీడర్‌షిప్ కాంక్లేవ్‌లో సెంట్రల్ నియోజకవర్గం వివిధ సూచికల్లో అగ్రస్థానంలో ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడం ఎంతో సంతోషకరమని అన్నారు. పార్టీ కార్యక్రమాల్లోనే కాకుండా ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కూడా సెంట్రల్ నియోజకవర్గం ముందంజలో ఉండటం అభినందనీయమని తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీ కోసం, ప్రభుత్వం కోసం ఏ విధంగా నిరంతరం కష్టపడుతున్నారో, అదే విధంగా బొండా ఉమా నాయకత్వంలో సెంట్రల్ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు, కార్యకర్తలు కష్టపడుతున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సీట్ల విషయంలో ప్రతి ఒక్కరూ పార్టీ నాయకత్వం నిర్ణయాన్ని గౌరవించాలని, ఆశావహులు ఎంతమంది ఉన్నా అందరికీ ఒకేసారి అవకాశం ఇవ్వడం సాధ్యం కాదని, పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరికీ తగిన న్యాయం జరిగేలా నాయకత్వం కృషి చేస్తుందని తెలిపారు. సెంట్రల్ పరిధిలోని 29 వార్డుల్లో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని శివనాథ్ పిలుపునిచ్చారు. విజయవాడ నగర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అందరూ కలిసి ముందుకు సాగాలని అన్నారు. అందరం ఒకే కుటుంబంలా,, ఒకే లక్ష్యంతో,,ఒకే తాటిపై నిలబడి పనిచేస్తే విజయవాడ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని నాయకులు పేర్కొన్నారు.

## డూండీ ఏకదంతాయ ఫ్రెండ్స్ సర్కిల్ అధ్వర్యంలో
# ముగిసిన వినాయక చవితి ఉత్సవాలు



విజయవాడ, సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ):- 34వ డివిజన్ లోని ఖుద్దుస్ నగర్ లో ఏర్పాటు చేసిన గణపతి మహోత్సవాల్లో టీడీపీ స్థానిక నాయకులు చింతల లక్ష్మయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ వినాయకుడు విఘ్నాలను తొలగించి, విజయాలను ప్రసాదించే దేవుడని, ప్రతి శుభకార్యానికి గణనాథుడి పూజతో శ్రీకారం చుట్టడం మన సంస్కృతిలో ప్రత్యేకమైన సంప్రదాయమని అన్నారు. వినాయక చవితి పర్వదినం భక్తి, ఆధ్యాత్మికతతో పాటు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని, ఉత్సవ కమిటీలు, యువత, స్థానిక ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని లక్ష్మయ్య అన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను అందరూ శాంతియుతంగా, భక్తిభావంతో, పరస్పర సహకారంతో నిర్వహించుకోవాలని కోరారు. ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజల జీవితాల్లో ఉన్న అన్ని విఘ్నాలు తొలగి అభివృద్ధి, విజయాలు చేకూరాలని శ్రీ వినాయకుడిని వేడుకున్నట్లు లక్ష్మయ్య తెలిపారు. సాయంత్రం మేళతాళాలతో, డప్పు వాయిద్యాలతో వినాయకుని నిమజ్జనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్ ,సిహెచ్ దుర్గా రావు, సిహెచ్ బాబు, కట్టా బాబ్జీ, డూండీశ్వర్ , బంగారం, కె.ఉమామహేశ్వరి, లేఖ, సిహెచ్ భవానీ, దుర్గా వెంకటేష్, రుత్విక్, జి.ప్రసాద్ , జి.మైత్రిమానస, స్థానిక యువత, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దౌత్యవేత్తకు దీపంతో ఆశీర్వాదం..!
## 'లాంగ్ లివ్ మోదీ' నినాదాలతో కూటమి శ్రేణుల సందడి



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి సెప్టెంబర్ 17; నేటి శుభోదయ :ఎతీ /దేశ గౌరవాన్ని ప్రపంచ వేదికపై చాటుతున్న ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ ఆయురారోగ్యాలతో చిరకాలం ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ మాచర్లలో కూటమి శ్రేణులు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గురువారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మోదీ 76వ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా 76 దీపాలను వెలిగించి ఆయనకు ఆశీర్వాదాలు తెలిపారు.ఈ సందర్భంగా కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు చిరు దీపాలను వెలిగిస్తూ మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం 'లాంగ్ లివ్ మోదీ' అంటూ నినాదాలు చేస్తూ ఆయన నాయకత్వాన్ని కొనియాడారు. దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మోదీ చేస్తున్న కృషిని నాయకులు ప్రస్తావించారు.కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు కజ్జం సైదయ్య, యాగంటి మల్లికార్జునరావు, యేనుముల కేశవరెడ్డి, రాజుబోయిన మధు యాదవ్, కాశీపతి, క్రాంతికుమార్, యేచూరి సురేష్, గుమ్మడి నాసరయ్య, కొమెర దుర్గారావు, మున్నా రాంబాబు, వజ్రం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వకర్మ స్ఫూర్తితో కూటమి పాలన
## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



అనంత పురం బ్యూరో సెప్టెంబర్, 17: నేటి శుభోదయ : సువర్ణ లంకా నగరం, ద్వారక, ఇంద్రప్రస్థం వంటి అద్భుత నగరాలను నిర్మించిన విరాట్ విశ్వకర్మ స్ఫూర్తితో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చేతి వృత్తుదారులకు ఆర్థిక మేలు కలిగేలా పథకాలు రూపొందిస్తూ, అభినవ విశ్వకర్మగా రాజధాని అమరావతితో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారన్నారు. విరాట్ విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండలోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన చిత్రపటానికి మంత్రి సవిత పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శిల్పులు, వృత్తి నిపుణులు, కార్మికులకు ఆద్యుడు విశ్వకర్మ భగవానుడు అని అన్నారు. హిందూ పురాణాల ప్రకారం సత్యయుగంలో దేవతల నివాసానికి స్వర్గలోకం, త్రేతాయుగంలో సువర్ణ లంకను, ద్వాపర యుగంలో ద్వారక నగరాన్ని, కలియుగంలో హస్తినాపురం, ఇంద్రప్రస్థం, పాండవులు నివసించిన మయసభను విశ్వకర్మ నిర్మించారన్నారు. విశ్వకర్మ స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. చేతి వృత్తుదారులకు సీఎం చంద్రబాబు అండగా ఉంటూ, గీత, వడ్డెర, చేనేత, ఇతర వృత్తులకు ఆర్థిక మేలు చేకూరేలా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. త్వరలో రూ.1000 కోట్లతో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టనున్నారన్నారు. అభినవ విశ్వకర్మ సీఎం చంద్రబాబు అని కొనియారు. తెలంగాణాలోని సైబరాబాద్ నగరం నిర్మించడమే కాకుండా రాజధాని అమరావతి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి ఎకరాకూ నీరందించేలా పోలవరం సహా పలు సాగునీటి ప్రాజెక్టులను సీఎం చంద్రబాబునాయుడు నిర్మిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. బీసీల ఆత్మ గౌరవం నిలిపేలా ఆయా సామాజిక వర్గాలకు చెందిన మహనీయుల జయంతులను రాష్ట్ర పండగలుగా నిర్వహిస్తున్నారు. విశ్వకర్మ జయంతిని కూడా రాష్ట్ర పండగగా నిర్వహిస్తున్నామన్నారు. విజయవాడలో రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 19వ డివిజన్‌లో 15 కొత్త విద్యుత్
## స్తంభాలను ఏర్పాటు చేయించిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ):- ఇటీవల నగరంలోని కురిసిన వర్షాలకు తూర్పు లోని 19వ డివిజన్ గ్రీన్‌ల్యాండ్ హోటల్ ఆర్ అండ్ బీ క్వార్టర్స్ దగ్గర ఉన్న రహదారుల వెంట ఉన్న 15 విద్యుత్ స్తంభాలు పూర్తిగా విరిగిపోయాయి. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ వెంటనే స్పందించి సంఘటన ప్రాంతాన్ని పరిశీలించి విద్యుత్ శాఖాధికారులతో మాట్లాడి వారిని కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు. ఎమ్మెల్యే గద్దె గురువారం ఉదయం ఈ ప్రాంతాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఉన్న ఏ సమస్యను అయిన తన దృష్టికి తీసుకువస్తే వెంటనే అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చూస్తానని అన్నారు. డివిజన్‌లోని సమస్యలను స్థానికంగా ఉండే కూటమి పార్టీ నాయకులకు లేదా తన కార్యాలయంలో స్వయంగా తెలియజేసినా సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. వర్షాలు పడుతున్న సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గద్దె సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, భాగం సాయి ప్రసాద్, పేరేపి ఈశ్వర్, దున్నా రత్నం, పి.కోటేశ్వరరావు, పరిశపోగు విజయ్, మహమ్మద్ జాహీర్, డి.శంకర్, టీ.శ్యామ్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 3వ డివిజన్ పాఠశాలల్లో
## వాటర్ ట్యాంక్ ఏర్పాటు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ):- సమాజసేవ చేయడంలో రోటరీ క్లబ్స్ ముందంజలో ఉన్నాయని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కొనియాడారు. గురువారం ఉదయం తూర్పు లోని 3వ డివిజన్ గుణదల ఈఎస్ఐ ఆసుపత్రి దగ్గర దాసరి గిరిధర అవంతి అంగన్‌వాడీ స్కూల్‌లోను, లూర్థు నగర్‌లోని అంగన్‌వాడీ స్కూల్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌లను ఎమ్మెల్యే గద్దె పరశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. చక్కటి మెనును రూపొందించి దాని ప్రకారం రోజూ నాణ్యమైన ఆహారాన్ని వారికి అందిస్తున్నామని చెప్పారు. నియోజకవర్గంలోని ఈ పాఠశాలలో తాగునీటికి ఇబ్బందిగా ఉందని తన దృష్టికి తీసుకువచ్చారని, వెంటనే రోటరీ విజయవాడ ఈస్ట్ వారు స్పందించి ఈ రెండు పాఠశాలల ఆవరణలో సుమారు రూ.60 వేలతో సింటెక్స్ వాటర్ ట్యాంక్‌లతో పాటుగా పైప్‌లైన్‌ను ఏర్పాటు చేయనున్నారని చెప్పారు. అంతేకాకుండా స్కూల్స్‌లో మైదానాన్ని కూడా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. లయన్స్, రోటరీ వంటి సంస్థలు సేవే పరమార్థంగా పనులు చేస్తారన్నారు. రోటరీ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. పీ--4 కార్యక్రమంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేదలకు అండగా ఉంటున్నారని గద్దె చెప్పారు.ఈ కార్యక్రమంలో గద్దె రమేష్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, తాడి బాబూరావు, పేరేపి ఈశ్వర్, నిమ్మగడ్డ దుర్గాప్రసాద్, ముమ్మనేని ప్రసాద్, దయాల శిరీషా గాంధీ, యలమంచిలి పండు, బండి సాయి కోమలి, గణేష్, సుబ్బారావు, శివలక్ష్మి, రాగాని సాయి, గుంజా ఏసు, ఎండీ అమానుల్లా, గల్లా రవి తదితరులు పాల్గొన్నారు.

## రూ.5 లక్షలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ కీసర ఎస్ఐ, సీఐ




ఖమ్మం, హైదరాబాద్, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ::: రేషన్ బియ్యం కేసులో బెయిల్ కోసం నిందితుల నుండి 10 లక్షలు డిమాండ్ చేసిన కీసర సీఐ అంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి. కీసర చెరువు వద్ద కారులో 5 లక్షలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులను చూసి పరుగులు పెట్టిన ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి.కెమికల్ టెస్టులు చేయించుకోకుండా ముప్పు తిప్పలు పెట్టిన ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి, సీఐ అంజనేయులు.కొన్ని రోజులుగా బిర్యానీలు, కూల్‌డ్రింక్స్ తీసుకురావాలని నిందితులకు సీఐ వేధింపులకు గురి చేసినట్లు తెలుస్తోంది. వేధింపులు తట్టుకోలేక ఏసీబీకి సమాచారం ఇచ్చిన బాధితుడు.కీసర చెరువు వద్ద నిమజ్జనం డ్యూటీలో లంచం తీసుకున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి.రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

## సీఐ శ్రీనివాసులుకు టీడీపీ నాయకుల సన్మానం



యాడికి సెప్టెంబర్ 17 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలంలో వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో, ఘనంగా నిర్వహించినందుకు స్థానిక సీఐ శ్రీనివాసులును యాడికి మండల టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ... సహచర పోలీసు సిబ్బంది, రెవెన్యూ, సచివాలయ అధికారుల సమన్వయంతో పాటు ప్రజలందరి సహకారంతోనే వినాయక చవితి వేడుకలను విజయవంతంగా పూర్తి చేయగలిగామని తెలిపారు.వేడుకల నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు గొర్తి రుద్రమ నాయుడు, పట్టణ అధ్యక్షుడు వెలిగండ్ల ఆదినారాయణ, తాలూకా తెలుగు యువత అధ్యక్షుడు తాంద్ర విక్రమ్, క్లస్టర్ ఇంచార్జ్ మాయకుంట్ల నారాయణస్వామి, కోడూరు నీలకంఠ రెడ్డి, తెల్లాకుల వెంకటేష్, జనసేన నాయకుడు మధు తదితరులు పాల్గొన్నారు.

## హాస్పిటల్ కాలనీలో వేడుకగా వినాయక నిమజ్జనం
### రూ. 8,100కి స్వామివారి వెండి బొడ్డు బిళ్ల బాలం శీన కి కైవసం



యాడికి సెప్టెంబర్ 17 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో వెలసిన రాముని గుడి వెనుక భాగంలో ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో గణపతి ఐదు రోజుల పాటు భక్తుల నుంచి ఘనమైన పూజలు అందుకున్నారు. అనంతరం నిర్వాహకులు స్వామివారి నిమజ్జనోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వినాయకుడి లడ్డూ ప్రసాదం, నుదిటి బిళ్ల, పంచ కండువాలు, బొడ్డులో ఉంచిన వెండి బిళ్లకు నిర్వాహకులు వేలం పాట నిర్వహించారు. గత కొన్ని సంవత్సరాలుగా స్వామివారి బొడ్డు బిళ్లను కైవసం చేసుకుంటున్న హాస్పిటల్ కాలనీకి చెందిన బాలం శీన, ఈ సంవత్సరం కూడా రూ. 8,100 వెచ్చించి ఆ వెండి బిళ్లను సొంతం చేసుకున్నారని నిర్వాహకులు తెలిపారు.

## ప్రసాద్ హైట్స్ లో ఘనంగా వినాయకునికి పూజలు



ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :: ఖమ్మం పట్టణంలోని సహకార నగర్ లోని ప్రసాద్ హైట్స్ లో వినాయక నవరాత్రుల పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ ప్రసాద్ హైట్స్ కు చెందిన ప్లాట్ ఓనర్స్ పాల్గొన్నారు.

# మోడీకి ఆశీర్వాద దీపాలు



నంద్యాల, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ::: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా, ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు, సంపూర్ణ ఆరోగ్యం కలగాలని ఆకాంక్షిస్తూ సకల దేవతలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఆశీర్వదించాలని ప్రార్థిస్తూ "ఆశీర్వాద దీపాలు" కర్నూలు చెన్నమ్మ సర్కిల్ లో వెలిగించామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి గురువారం రాత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగరాజు , జనసేన జిల్లా అధ్యక్షులు చింత సురేష్ , ఎన్ డి ఎ నాయకులు, కార్యకర్తలు, బైరెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే లక్ష్యంగా నూతన అడుగులు
- కాంగ్రెస్‌లో తుమ్మల సురేష్ చేరిక
- మంత్రి పొంగులేటి సమక్షంలో చేరికతో నూతన ఉత్తేజం
- ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సమిష్టి కృషికి తొలి అడుగులు



ఖమ్మం, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ :::గ్రామాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సమిష్టి ప్రగతిని లక్ష్యంగా చేసుకుని ఖమ్మం రూరల్ మండలం ఎంవీ పాలెం గ్రామ మాజీ సర్పంచ్, సీపీఎం పార్టీ నాయకులు తుమ్మల సురేష్ గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మల సురేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామానికి వర్తింపజేసి ముందుకు తీసుకెళ్లేందుకు అందరినీ కలుపుకుని పనిచేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు "నేటి శుభోదయ" ప్రతినిధి కి తెలిపారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు అందేలా కృషి చేయడంతో పాటు ప్రజల అవసరాలు, సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పదవులు, రాజకీయాలకంటే గ్రామ ప్రజల సంక్షేమమే ముఖ్యమని, గ్రామం అభివృద్ధి చెందితేనే ప్రతి కుటుంబం ముందుకు సాగుతుందనే భావనతో సమిష్టి కృషికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఎంవీ పాలెం గ్రామాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు ఆకాంక్షించారు. గ్రామంలో మౌలిక వసతులు, ప్రజా అవసరాలు, సంక్షేమ కార్యక్రమాలపై సమన్వయంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.గ్రామ ప్రజల సమస్యలను తెలుసుకోవడం, వారి ఆశలు, ఆకాంక్షలకు అండగా నిలవడం, అందరినీ కలుపుకుని అభివృద్ధి వైపు అడుగులు వేయడమే తన లక్ష్యమని అందుకే మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నమ్మి కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తుమ్మల సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట వీరభద్రం, మద్దులపల్లి మార్కెట్ చైర్మన్ బైరి హరినాధబాబు, ఖమ్మం మార్కెట్ మాజీ చైర్మన్ మద్ది మల్లారెడ్డి, మద్ది వీరారెడ్డి, మద్ది కిషోర్‌రెడ్డి, సర్పంచ్ కుమ్మరి అంబేద్కర్, సర్పంచ్ పాపా నాయక్, ప్రతాపనేని రఘు, గుండు నాగేశ్వరావు, బుర్ర రాజేష్, టీం పొంగులేటి పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్ ఆరెంపుల బద్రిసాయి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యానికి రూ.10 లక్షల ఎల్ఓసీ
## అందించిన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్



ఏలూరు, సెప్టెంబర్ 17, నేటి శుభోదయ ::: చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన కోలా మహాలక్ష్మి, భర్త వినోద్ చిన్నారి అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. చిన్నారికి మెరుగైన వైద్యం అందించేందుకు అవసరమైన వైద్య ఖర్చులు భరించే స్థోమత లేక కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ దృష్టికి తీసుకువచ్చారు. కుటుంబ సభ్యులు క్యాంప్ కార్యాలయంలో శాసనసభ్యులను కలవగా, వారి పరిస్థితిని తెలుసుకున్న ఆయన వెంటనే స్పందించారు. చిన్నారి వైద్యానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా రూ.10 లక్షల విలువైన ఎల్ఓసీ లేఖను కుటుంబ సభ్యులకు అందజేశారు. అవసరంలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి, చిన్నారి వైద్యానికి తక్షణ సహాయం అందించిన శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## విస్సన్నపేట మండల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో
## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు





విస్సన్నపేట : నేటి శుభోదయ(ప్రతినిధి కమలాకర్) ప్రధాని నరేంద్రమోడీ జన్మదినోత్సవం సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గ విస్సన్నపేట గ్రామంలోని బస్సు స్టాండ్ సెంటరు నందు భారత ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి భారీ కేక్ కట్ చేసి పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమాన్ని తిరువూరు నియోజవర్ మార్కెట్ యార్డు డైరెక్టర్ అబ్బినేని చంద్రశేఖర్ (బాబు)ఆధ్వర్యంలో నిర్వహించగా కూటమి నాయకులతో కలిసి ఆశీర్వాద దీపం వెలిగించి ఆలయంలో అర్చన చేసి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మళ్ళీ రాబోయే ఎన్నికల్లో బిజెపి ఘన విజయం సాధించాలని కోరుకుంటూ దేవ, దేవతలను మొక్కుకోవటం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు తదుపరి గౌరవ సుచనగా పార్టీ సీనియర్ నాయకులు వేగి రామారావు, అలాగే యశోద సుందర రావు లకు అలాగే యువ టిడిపి నాయకులు గిరిబాబు లకు గౌరవ సన్మానం చేసి వారి సూచనలు సలహాలు తీసుకోవటం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పూలపాక బాబు, జిల్లా మీడియా కన్వీనర్ మేడా కమలాకర్,ఎన్టీఆర్ జిల్లా మైనార్టీ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు సయ్యద్ తాజుద్దీన్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మాజీ కౌన్సిల్ సభ్యులు దగ్గుల దాస్,మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొక్కెరగడ్డ నాగరాజు,ఓబీసీ మోర్చా నాయకులు పిల్లి ఎలమంద గారు ఓబిసి మోర్చా విస్సన్నపేట మండల అధ్యక్షులు గంజినబోయిన వీరభద్రం, మైనార్టీ మోర్చా నాయకులు బాబు,విస్సన్నపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రాయల సుబ్బారావు, ముత్తంశెట్టి వంశీ జనసేన పార్టీ యువ నాయకులు తోట కిషోర్ కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది...

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .